# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త
మంగళవారం 16, జూన్ 2026 | 8 పేజీలు




## రేపు జిల్లాకు కేటీఆర్ రాక

**విలేకరుల సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

2వ పేజీలో...




# ఈదుల చెరువులో ఇరిగేషన్.. తవ్వకాలు?

**పూడిక ముసుగులో వేల టన్నుల మట్టి రవాణా**

- నిబంధనలకు విరుద్ధంగా లోతట్టులో భారీ తవ్వకాలు
- ఇంజనీర్లే ఇంచక్కా పర్యావరణానికి సెగపెడుతున్నారా
- ప్రజలు మొరపెట్టుకుంటున్నా బేఖాతర్
- వందల ట్రాక్టర్ల మోతతో గుర్రాలచెర్వు ప్రజల ఆక్రందన
- ప్రైవేట్ వ్యక్తులకు సంబంధం లేదన్న డిఇఇ వెంకటేశ్వరరావు
- మరి నీటిపారుదల వారికేమైనా మినహాయింపు ఉన్నదా
- మీరు కళ్ళుమూసుకుంటే సరిపోతుందా
- బయటికి ఎన్నివేల ట్రిప్పులు పోతున్నాయో చూపిస్తాం రండి
- గాల్లో కలిసిన జూపల్లి రమేష్ వాగ్దానం
- ఈ చెర్వు ఊపిరితీసి దొంతికుంటని బతికిస్తారట
- అసలు ఈకట్ట బలోపోతానికి లీడ్ ఎక్కడిచ్చారు

అశ్వారావుపేట/ప్రభాతవార్త

కంచే చేనుమేసిందనే పాత సామెత మనమెరిగినదే. అశ్వారావుపేట నీటిపారుదల విభాగపు అధికారుల పరిస్థితీ ఇప్పుడిలానే ఉన్నది. పట్టణానికి అతి సమీపంలో గుర్రాలచెర్వు రోడ్‌లో ఉన్న "ఈదుల చెర్వు" నుంచి సాక్షాత్తూ ఇంజనీర్లే నిబంధనలకు నిలువునా విస్మరించి "పూడిక ముసుగులో" లక్షల టన్నుల మట్టిని తవ్వేసి.., ఈ అక్రమ ఫలితంతో., ఇక్కడికి దగ్గర్లోనే ఉన్న "దొంతికుంట" ని ఉద్ధరించడానికి కుస్తీలు పడుతున్నారు. ఇది చాలా దారుణం. ప్రతీ వేసవిలో చిన్నచిన్న చెర్వులు, కుంటల్లో నీరు పూర్తిగా ఎండిపోయే సందర్భంలో "పూడిక తీత" అనేది అనాదిగా వస్తున్న అధికారిక సాంప్రదాయం. ఈ పూడికలో న్యూట్రెంట్స్ ఉంటాయి కాబట్టి సమీపంలోని రైతులే తమంతట తాముగా ఈ పూడిక తీసుకుని దాన్ని వారి

2వ పేజీలో...




# పుట్ట గొడుగుల్లా వెలుస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లు..!

- గిరిజన ప్రాంతాల జలసంపద దోపిడి
- అనుమతుల లేకుండానే ప్లాంట్ల నిర్వహణ
- ప్రజారోగ్యం పేరుతో ప్రకృతి సంపదకు ముప్పు..!
- విష రసాయనాలతో శుద్ధ జలాల తయారీ
- మితిమీరిన రసాయనాలతో ప్రజారోగ్యానికి హాని
- నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారుల నిర్లక్ష్యం

**ఇల్లందు, ప్రభాతవార్త:** పచ్చని అడవులు, కొండలు, వాగులు, వంకల మధ్య ఉన్న గిరిజన ప్రాంతాల్లో ఇటీవల మినరల్ వాటర్ ప్లాంట్లు పిట్టగొడుగుల్లా వెలుస్తుండటం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. ఒకప్పుడు తాగునీటి కోసం బోర్లు వేయాల్సిన అవసరం కూడా లేని ప్రాంతాల్లో ఇప్పుడు లక్షల లీటర్ల నీటిని వాణిజ్య అవసరాల కోసం తోడేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల అవసరాలకు సరిపడే నీటిని పరిశ్రమల పేరుతో వ్యాపార వస్తువుగా మార్చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. 2వ పేజీలో

# ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి సమస్య తీరేనా....?

- అప్తలాజీ వైద్యుడు లేక సామాన్యుల ఆవేదన..
- కంటి శాస్త్ర చికిత్సలు జరిగేది ఎన్నడో..?
- పూర్తిస్థాయిలో కంటి వైద్య నిపుణులు వచ్చేదెన్నాడో..?
- కలెక్టర్ సాబ్ జరా దేకో



ఖమ్మం వైద్య విభాగం, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో కంటి విభాగం లో సరిపడా వైద్యులు లేక ఆసుపత్రి కి వచ్చిన కంటి బాధితులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. గత దశాబ్ద కాలంగా జిల్లా వైద్య విధాన పరిషత్తు నుండి డి ఎం ఈ రూపాంతరం చెందే వరకు అన్ని విభాగాల కల్లా కంటి శాస్త్ర చికిత్స విభాగంలో ఎన్నో విజయాలు

2వ పేజీలో...




# ఈదుల చెర్వులో ఇరిగేషన్ తవ్వకాలు !?

## మొదటి పేజీ తరువాయి..

పంటలకు వాడుకుని సుసంపన్నం(ఎన్రీచ్‌మెంట్) కావాలనేది దీని ఉద్దేశ్యం. అదేసమయంలో వర్షాలు పడ్డాక పూడిక తీయబడ్డ చెర్వుల్లో నీటినిల్వసామర్థ్య పెరిగి పునర్జీవం పోసుకుంటుందని నిపుణులు ఈ ప్రక్రియని అధికారికంగా చేపడుతున్నారు. ఈ అవకాశాన్ని సాకుగా తీసుకుని అశ్వారావుపేట ఇరిగేషన్ విభాగం "ఈదుల చెర్వు నుంచి పూడిక" వంకతో చెర్వు లోతట్టుని అస్తవ్యస్తం చేసేస్తున్నది. అక్కడికి వెళ్ళి చూస్తే అసలీ అధికార్లు ఇంతిలా బాధ్యతలు ఎలా గాలికి వదిలేశారనే ఆశ్చర్యం కలుగుతుంది.

### ఇంజనీర్లకు రూల్స్ తెలియవా

చెరువుల్లో పూడిక తీత పనులకు తెలంగాణా ఇరిగేషన్ ఏక్ట్‌లో చాలా కట్టుదిట్టమైన నిబంధనలున్నాయి. పర్యావరణానికి అలానే చెర్వు నిర్మాణానికీ (ఎన్విరాన్‌మెంట్ అండ్ స్ట్రక్చరల్ డ్యామేజ్) ఎలాటి ముప్పు రాకుండా.,చెర్వు లోతట్టులో కేవలం 0.60మీటర్లు అంటే కేవలం 2 అడుగుల మందపు పూడిక పొరను మాత్రమే వెలికితీసి.,దాన్ని కేవలం రైతుల పంటలకు పోషకాలుగా మాత్రమే వాడుకోవాలనేది ఈ చట్టంలో చెప్పిన సంగతి. కట్టకు 10హెచ్ సూత్రంతో తవ్వకాల దూరాన్ని పాటించాలని అందులో చాలా గట్టిగా సూచించారు. అంతే కాదు ఈ ప్రక్రియ జరగడానికి సంబంధిత ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక అనుమతులు ఇవ్వాలి. నిబంధనలకు మించి అంటే 2 అడుగుల పొరను దాటి తవ్వుతుంటే వీరు దగ్గరుండి నియంత్రించాలి. పైగా ఆ సరుకు సద్వినియోగమవుతున్నదా లేక.,ఏదేని కమర్షియల్ లేదా వ్యక్తిగత వ్యవసాయేతర అవసరాలకు వాడుతున్నారా అనేదాన్నీ ఇంజనీర్లు పర్యవేక్షించాలి. కానీ అశ్వారావుపేట ఇరిగేషన్ చేస్తున్నదేమిటి. అందుకు విరుద్ధంగా నిలువునా వీళ్ళంతట వీళ్ళే నిబంధనలను అదే చెర్వులో పాతి కప్పెట్టేస్తున్నారు.

### అధికారులే అక్రమాలకు తెరతీశారా

ఇప్పటిదాకా చెప్పిన విషయాలు పరిశీలించినప్పుడు కేవలం పూడిక తీత అనేది 2 అడుగుల లోతుకి మించరాదు. అంతే కాదు కేవలం రైతుల పంటల పోషకాలుగా మాత్రమే వాడుకోవాలి. కానీ ఇరిగేషన్ వారు ఒంటిమీద స్పృహలేకుండా.,తాము బాధ్యతగల ప్రభుత్వ అధికారులమనే కనీస ఇంగితం లేకుండా ప్రవర్తిస్తున్నారు. సమీపంలోనే ఉన్న దొంతికుంట చెర్వు కట్ట బలోపేతానికి ఈ ఈదులచెర్వు లోతట్టులో పెద్దఎత్తున తవ్వేస్తున్న అక్రమ మట్టిని వినియో గిస్తున్నారు. కేవలం వ్యవ సాయ అవసరాలకు మాత్రమే వాడుకోవాల్సిన పూడికని రూ.5 కోట్ల తో నిర్మిస్తున్న దొంతికుంట కు తరలించడం పట్ల గుర్రాల చెర్వు సమీప ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈదులచెర్వుని ఎవరైనా చూస్తే భయమేస్తుంది. 10 అడుగులకు పైగా లోతైన గోతులు తవ్వేసి మట్టి తీసేస్తున్నారు. రేపు వర్షాలు పడి చెర్వు నిండితే సమీప ప్రాంతాల పశువులు లేదా గొడ్ల కాపర్లు నీటి ఉపరితలం నుంచి లోపల కనిపించకపోతే.,ఆ గోతుల్లో పడి ప్రాణాలు పోగొట్టుకోవడం గ్యారంటీ. అంత ప్రమాదకరంగా పరిస్థితి తయారైంది. వందల కొద్దీ తిరుగుతున్న మట్టి ట్రాక్టర్లు గుర్రాలచెర్వు అశ్వారావుపేట రోడ్‌ని సర్వనాశనం చేస్తున్నాయి. ఈ ఇంజనీర్ల అక్రమాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడానికి రంగం సిద్ధమవుతున్నది.

### గాల్లో కలిసిన జూపల్లి రమేష్ వాగ్దానం :

ఈదుల చెర్వు మట్టి దురాగతాలపై గుర్రాలచెర్వు ప్రజలు మొన్నీమధ్యన మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జూపల్లి రమేష్‌కి ఫిర్యాదు చేశారు. తమ చెర్వుని అడ్డగోలుగా ధ్వంసం చేస్తున్నారని.,లోతైన గోతులవల్ల తమ ప్రాణాలకు ముప్పుపొంచి ఉన్నదని.,కేవలం రెండడుగుల వరకూ పూడిక తవ్వాల్సింది పోయి.,ఇరిగేషన్ ఇంజనీర్లే దగ్గరుండి మరీ అవినీతికి పాల్పడుతున్నారని తక్షణం దీన్ని ఆపాలని కోరారు. దీనిపై స్పందించిన రమేష్ ఇంజనీర్లుకు సూచనలు చేశారు. ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని.,తక్షణం ఈదుల చెర్వు తవ్వకాలు ఆపేయాలని కోరడంతో ఒక్క రెండు రోజుల పాటు మొహమాటానికి ఆపారంతే. మళ్ళీ మామూలే. జూపల్లి రమేష్ మాట నిలబడలేదు. తనను ఎన్నుకున్న ప్రాంత వాసుల ఈ కనీస విజ్ఞప్తయినా నెరవేరలేదు.

### ఇంజనీర్లతో ప్రైవేటు వ్యక్తుల పంతం

పనిలో పనిగా ఇరిగేషన్ ఇంజనీర్లతో పాటు కొందరు ప్రైవేటు వ్యక్తులు కూడా భారీఎత్తున తవ్వకాలు మొదలెట్టి తమ అవసరాలకు మట్టిన పట్టుకుపోతు న్నారు. కాగా వీరిని ఇంజనీర్లు నియంత్రించేందుకు ప్రయత్నించగా.,వీరికి చెంపదెబ్బ తగిలినంత పనయింది. దొంతికుంట చెర్వుకయితే మీరు అక్రమంగా ఈ ఈదుల చెర్వులో మట్టి తవ్వచ్చుగానీ.,మేం తవ్వుకుంటే తప్పు వచ్చిందా.,మీరూ తోలద్దు మేమూ తోలమంటూ బెదిరించారు. దీంతో ఆ ఇంజనీర్లు నిలువునా వణకిపోయి సరే అందరం కలిసి దోచుకుందాం అన్నట్లుగా చెర్వుని సరిసమానంగా సర్వనాశనం చేస్తున్నారు. ఇదీకథ. పాపం దొంతికుంట కాంట్రాక్టర్ల సంక్షేమం కోసం అశ్వారావుపేట ఇరిగేషన్ పడాల్సినదంతా పడుతున్నది.

### ఇది పూడిక కాదు భారీ మట్టి తవ్వకాలే : డిఈఈ వెంకటేశ్వరరావు

దీనిపై అశ్వారావుపేట ఇరిగేషన్ డిఇఇ వెంకటేశ్వ రరావుని వివరణ కోరగా.,ప్రైవేటు వ్యక్తులెవరూ తోలడంలేదని.,ఇరిగేషన్ మాత్రమే తవ్వుతున్నదని అన్నారు. 2 అడుగులకు మించి మీరు మాత్రం ఎలా తవ్వుతారని ప్రశ్నిస్తే.,సరే ఆపేస్తా మంటూనే.., ఎంత లోతైనా తవ్వుకోవచ్చునీ.,గోతులు కనిపించకుండా చదునుచేసేస్తామని., అసలిది పూడిక కాదు మట్టి తవ్వకాలే అనుకోండన్నారు.

దొంతికుంట పనులు ప్రభుత్వ అవసరమని.,మట్టికోసం కాంట్రాక్టర్‌కి డబ్బులు ఇవ్వమని కేవలం లీడ్ మాత్రమేనని., ట్యాంక్ బెడ్‌లో ఎంత లోతైనా తవ్వి మట్టి సేకరించ వచ్చ న్నారు.. మరి వీళ్ళు చూడ్డంలేదో చూసీ నటిస్తున్నారో తెలి యదు గానీ.,పబ్లిగా కొందరు ప్రైవేటు వ్యక్తులు కూడా ఇరిగేషన్ వారితో జాయింట్‌గా మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు. చెర్వులో ఓ పక్కన ఇంజనీర్ల జెసిబి.,మరో పక్కన కమర్షియల్ సెక్టార్ల జెసిబి. ఇంచక్కా చట్టపట్టాల్ వేసుకుని ఈదుల చెర్వుని బొందపెడుతున్నారంటూ విమర్శిస్తున్న బాధిత ప్రజలకు మీరేం చెబుతారు.

---

# పుట్ట గొడుగుల్లా వెలుస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లు..!

## మొదటి పేజీ తరువాయి..

### అనుమతులన్నీ తీసుకున్నారా..? లేక నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారా..?

మినరల్ వాటర్ ప్లాంట్ స్థాపించాలంటే కేవలం భవనం కట్టడం, బోర్ వేయడం సరిపోదు. సంబంధిత శాఖల నుంచి పలు అనుమతులు తప్పనిసరి. ముఖ్యంగా షెడ్యూల్డ్ ప్రాంతాల్లో అయితే మరింత కఠినమైన నిబంధనలు అమలులో ఉన్నా యి. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఈ నిబంధనలు కాగితాలకే పరిమితమ వుతున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### గ్రామసభ అనుమతి ఉందా..?

గిరిజన ప్రాంతాల్లో భూమి, నీరు, అటవీ వనరులకు సంబంధించిన నిర్ణయాల్లో గ్రామసభకు కీలక పాత్ర ఉంది. గ్రామసభ తీర్మానం లేకుండా పరిశ్రమలకు మార్గం సుగమం చేయడం చట్ట విరుద్ధమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్థుల అభిప్రాయాలను పక్కన పెట్టి అనుమతులు ఇచ్చారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### భూమి చట్టాలు పాటించారా..?

గిరిజన భూముల విషయంలో ప్రత్యేక రక్షణ చట్టాలు అమలులో ఉన్నాయి. భూ మి యాజమాన్యం, లీజు, బదిలీ వంటి అంశాల్లో రెవెన్యూ శాఖ, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, జిల్లా యంత్రాంగం పరిశీలన అవసరం. భూమి సేకరణ ప్రక్రి య పారదర్శకంగా జరిగిందా లేదా అన్నది ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారుతోంది.

### భూగర్భ జలాల శాఖ అనుమతి తీసుకున్నారా..?

వాణిజ్య అవసరాల కోసం భూగర్భ జలాలను వినియోగించాలంటే సంబంధిత భూగర్భ జలాల అధికారుల అనుమతి తప్పనిసరి. రోజుకు ఎంత నీరు తోడ వచ్చు, ఆ ప్రాంతంలో నీటి లభ్యత ఎంత ఉందనే అంశాలపై అధ్యయనం చేయాల్సి ఉంటుంది. అయితే కొన్ని చోట్ల భారీ సామర్థంతో బోర్లు నడుస్తున్నప్పటికీ పర్యవేక్షణ కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### కాలుష్య నియంత్రణ మండలి పాత్ర ఏమైంది..?

నీటి శుద్ధి ప్రక్రియలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలు, ప్లాస్టిక్ సీసాల వినియోగం, రసాయనాల నిర్వహణ వంటి అంశాలపై కాలుష్య నియంత్రణ మండలి నుంచి ముందస్తు అనుమతులు అవసరం. వ్యర్థ జలాల నిర్వహణ సక్రమంగా లేకపోతే భూగర్భ జలాల నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

### ఆహార భద్రత అనుమతులు తీసుకున్నారా..?

ప్రజలకు విక్రయించే తాగునీరు కావడంతో ఆహార భద్రత శాఖ అనుమతి తప్పనిసరి. నీటి నాణ్యత పరీక్షలు, పరిశుభ్రత ప్రమాణాలు, నిల్వ విధానాలు అన్నీ నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. క్రమం తప్పకుండా నమూనాలు పరీక్షి ంచాల్సి ఉంటుంది.

### నాణ్యత ధృవీకరణ ఉందా..?

తాగునీటి ఉత్పత్తికి భారత ప్రమాణాల సంస్థ ధృవీకరణ అవసరం. నీటిలో ఉండే ఖనిజాల స్థాయి, సూక్ష్మజీవుల నియం త్రణ, శుద్ధి విధానం వంటి అంశాలపై నిర్దిష్ట ప్రమాణాలు ఉన్నాయి. వీటిని పాటించకపోతే ప్రజారోగ్యానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది.

### అడుగంటిపోతున్న భూగర్భ జలాలు..!

ఒక మినరల్ వాటర్ ప్లాంట్ రోజుకు వేల నుంచి లక్షల లీటర్ల నీటిని వినియోగించే అవకాశం ఉంటుంది. దీని ప్రభావం చుట్టుపక్కల బోర్లు, బావులపై పడే ప్రమాదం ఉంది. ప్రస్తుతం నీరు సమృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో కూడా భవిష్యత్తులో నీటి మట్టాలు పడిపోయే పరిస్థితులు ఏర్పడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### వ్యాపార లాభాల కోసం ప్రజల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారా..?

ఈ రోజు నీటిని సీసాల్లో నింపి అమ్మడం లాభదాయకంగా కనిపించినా, రేపు అదే ప్రాంత ప్రజలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడవాల్సిన పరిస్థితి వస్తే బాధ్యత ఎవరిది అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సహజ వనరులపై కొద్దిమంది ఆధిపత్యం పెరిగితే గిరిజన గ్రామాల జీవనాధారమే ప్రమాదంలో పడే అవకాశం ఉందని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల మౌనం ఎందుకు..?

గ్రామసభ అనుమతులు, భూగర్భ జలాల అనుమతులు, కాలుష్య నియంత్రణ అనుమతులు, ఆహార భద్రత ధృవపత్రాలు, భూమి చట్టాల అమలు తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అనుమ తులు లేకుండా నడుస్తున్న ప్లాంట్లు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ప్రకృతి సంపద ప్రజలది... వ్యాపార వస్తువు కాదు..!

గిరిజన ప్రాంతాల జలసంపదపై జరుగుతున్న ప్రతి చర్యను గ్రామసభలు, ప్రజాప్రతినిధులు, అధికారులు నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

### వాటర్ ప్లాంట్లను విస్తృతంగా తనిఖీలు: మహమ్మద్ షా ఖాసీం, తహసిల్దార్, ఇల్లందు

ఇల్లందు పట్టడంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో వాటర్ ప్లాంట్ల నిర్వహణ విషయంలో త్వరలో విస్తృత తనిఖీలు చేపడతాం. అనుమతులు, మినరల్ వాటర్ తయారీ, ప్లాంట్లో నిర్వహణ, నాణ్యత, పరిశుభ్రత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి లోపాలుంటే చట్టపరంగా చర్యలు తీసుకుని సీజ్ చేస్తాం.

---

# ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి సమస్య తీరేనా....?

## మొదటి పేజీ తరువాయి..

సాధించింది. ప్రతి నెల చిన్న చితక 100 నుండి 200 వరకు శాస్త్ర చికిత్సలు జరిగినయి అంటే అతిశయోక్తి కాదు, కంటి శాస్త్ర చికిత్సలో ఎన్నో విజయాలు సాధించిన కంటి వైద్య నిపుణులు ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో లేకపోవడంతో పేద మధ్యతరగతి కుటుంబాలు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రైవేట్ వైద్యానికి పోలేక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆశ్రయించే వారికి ఇక్కడ కంటి వైద్యులు సమయానికి లేక పోవడంతో ఆర్థిక భారం తప్పడం లేదని అంటున్నారు . తాజాగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా కంటి వైద్యం పై కోలుకోలేని దెబ్బ పడింది. ఈ విభాగం లో సీనియర్ కంటి వైద్య నిపుణులు బదిలీ కావడం, వారి స్థానంలో ఎవరు రాకపోవడంతో జిల్లా ఆసుపత్రి అంధకారంలో పడినట్లు అయింది. బదిలీకి ముందు ఈ విభాగంలో ఒక ప్రొఫెసర్ సివిల్ సర్జన్ విధులు నిర్వహించేవారు. అదేవిధంగా ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఎస్ ఆర్ లు కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహించేవారు.కాగా ప్రస్తుతం కంటి విభాగం లో 2సివిల్ సర్జన్ పోస్ట్ ల తో పాటు ప్రొఫెసర్, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఖాలిగా ఉండగా ప్రస్తుతం ఇద్దరు కాంట్రాక్టు వైద్య నిపుణులచే సేవలు కొనసాగడంతో కంటి వైద్య శాస్త్ర చికిత్సలు నత్త నడక నడుస్తున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కంటి వైద్య నిపుణుడి రాక కోసం ఎదురుచూపు.... ప్రతిరోజు వందల సంఖ్యలో కంటి సమస్యతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వందల సంఖ్యలో వస్తుంటారు. ఈ విభాగంలో ప్రతినెల క్లిష్టమైన, సాధారణమైన కంటి శాస్త్ర చికిత్సల నివారణ కోసం వస్తు ఉంటారు. కాగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కంటి వైద్య నిపుణులు లేకపోవడంతో కంటి సమస్యతో బాధపడేవారు ఆందోళన చెందవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి సమస్యపై బాధపడే వారికి కలెక్టర్ స్పందించాలి.. ప్రభుత్వ ఆసుపత్రికి కంటి సమస్యతో వచ్చే వారికి కలెక్టర్ స్పందించి వెంటనే సీనియర్ కంటి నిపుణులను నియమించాలని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే కంటికి సంబంధించిన రోగులు కోరుతున్నారు.

ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉన్నారు...డాక్టర్ నరేందర్ సూరిడెంటెండెంట్

పూర్తి స్థాయి కంటి వైద్య నిపుణులు లేకుండా పోలేదు. ప్రస్తుతం ఇద్దర్లు డాక్టర్లు ఉన్నారు. సీనియర్ కంటి వైద్య నిపుణులు బదిలీ కావడం వారి స్థానంలో వేరే వారు రాకపోవడంతో ఒత్తిడి పెరిగింది.

---

# రేపు జిల్లాకు కేటిఆర్ రాక

## మొదటి పేజీ తరువాయి..

భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ఈ నెల 17వ తేదీన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటిఆర్) ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నూతన ఇంచార్జ్‌గా నియమితులైన పార్టీ సీనియర్ నాయకులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో స్థానిక శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ పాల్గొన్నారు. తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ, పార్టీని బూత్ స్థాయి నుండి అత్యంత పటిష్టంగా నిర్మించే ప్రక్రియలో భాగంగా ఈ పర్యటన ఖరారైందని తెలిపారు. 17వ తేదీ ఉదయం 11 గంటలకు పాలేరు నియోజకవర్గ పరిధిలోని శ్రీహర్ష కన్వెన్షన్ (ఎంట్రన్స్ క్రాస్ రోడ్) నందు నిర్వహించబోయే నియోజకవర్గ ముఖ్య ప్రతినిధుల సమన్వయ కమిటీ సమావేశానికి కేటిఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. పాలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమం అత్యంత పద్ధతిగా జరగబోతుందని, ఉమ్మడి జిల్లాలోని 10 నియోజకవర్గాల ఇంచార్జులు, రాష్ట్ర పార్టీ నియమించిన ప్రత్యేక ఇంచార్జులు ,జిల్లా ముఖ్య నాయకులందరూ దీనికి హాజరవుతారని స్పష్టం చేశారు. ఈ సమావేశం సాధారణ భారీ బహిరంగ సభ కాదు. ఇది కేవలం ఎంపిక చేసిన బూత్ స్థాయి ప్రతినిధులు (291 మంది బిఎల్ఏలు), డిజిటల్ మెంబర్‌షిప్ ఇంచార్జులు (బూత్‌కు ఇద్దరి చొప్పున), నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులతో (మొత్తం 1000 మంది లోపు) కూడిన ప్రత్యేక "శిక్షణ శిబిరం". కావున ఉమ్మడి జిల్లాలోని ఇతర నియోజకవర్గాల కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఇబ్బంది కలిగించవద్దని కోరారు. 100!! డిజిటలైజ్డ్ సభ్యత్వ నమోదు సరికొత్త యాప్ ల్యాంచ్..గతంలో ఇళ్లలోనే కూర్చుని సభ్యత్వాలు చేశారనే అపవాదులకు తావులేకుండా, ఈసారి అత్యంత పారదర్శకంగా "రాశి కంటే వాసి ముఖ్యం" అనే నినాదంతో 100!! డిజిటలైజ్డ్ సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టబోతున్నట్లు రవీందర్ రావు ప్రకటించారు. రాబోయే రెండు మూడు రోజుల్లోనే పార్టీ అధినేత కేసిఆర్ చేతుల మీదుగా ప్రత్యేక మొబైల్ యాప్ లాంచ్ కానుంది. ఈ ప్రక్రియ జూన్ 25 నుండి జూలై 25 వరకు నెల రోజుల పాటు సాగనుండగా, జూలై 31 లోపు ఫామ్8 ద్వారా కొత్త ఓట్ల నమోదు లేదా సవరణలు చేసుకోవాల్సి ఉంటుందను తెలిపారు. 2002 తర్వాత జరుగుతున్న ఈ అతిపెద్ద ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలను, పార్టీ శ్రేణులను చైతన్యపరచడానికి పాలేరు వేదికగా కేటిఆర్ దిశానిర్దేశం చేయనున్నారు" అని పేర్కొన్నారు.సమావేశం అనంతరం ఇంచార్జి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీంద్ర రావు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, తదితర ముఖ్య నాయకులతో కలిసి మీటింగ్ వేదికను పరిశీలించినారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, నాయకులు బిచ్చాల తిరుమలరావు, మొర్రిమేకల నాగేశ్వర రావు, కోటి సైదిరెడ్డి, బంక మల్లయ్య, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, పేరం వెంకటేశ్వర్లు, నెమలికొండ వంశీ, పటేటి సాయి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేదోడి భూమిపై.. ఓ కబ్జాకోరు దౌర్జన్యం ..?

అక్రమంగా తమ భూమిని లాక్కోవడం కోసం రెండేళ్లుగా నానా తిప్పలు పెడుతుండని తహశీల్దార్ కార్యాలయం ఎదుట వృద్ధ దంపతుల కుటుంబం లబో దిబో..చట్ట పరిధిలో చర్యతీసుకుంటాం:తహశీల్దార్

**కొణిజర్ల జూన్ 15ప్రభాత వార్త**

:మైనార్టీ కులానికి చెందిన పేదోడి భూమిపై ఓ ప్రబుద్ధుడు కన్నేసి అక్రమంగా లాక్కోవడం దౌర్జన్యంతో కోసం గత రెండేళ్లుగా కబ్జాయత్నం చేస్తూ ఇబ్బందులు పెడుతున్నాడని..తమ భూమిని కాపాడి, కుటుంబానికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని.. కుటుంబంతో సహ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి లబోదిబోమని అంటూ గోడెల్లబోసుకున్నారు.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గుబ్బగుర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో,మేకాలగుంట గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 454/ఇ/1/1లో 2.04 ఎకరాలు భూమి మీర్జా అమీర్ బీకి తన తల్లి నుంచి వారసత్వంగా సంక్రమించింది. సదరు భూమికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టాదారు పాస్ పుస్తకం తో పాటు గత ప్రభుత్వహయాంలో ధరణి,భూభారతి పాస్ పుస్తకాలు వచ్చాయి. తాము అండదండలేని పేద అభాగ్యులమనే ఉద్దేశంతో, మా భూమిని గ్రామానికి చెందిన అజయ్ కుమార్ అనే వ్యక్తి కన్ను వేసి దౌర్జన్యంతో ఆక్రమించుకోవడానికి గత రెండేళ్లక నానా ఇబ్బందులు పెడుతున్నాడని బాధితులు ఆరోపించారు. ఇట్టి విషయమై బాధితులు పలుమార్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా కానీ సివిల్ వ్యవహారం కావడంతో పోలీసులు పట్టించుకోకపోవడంతో, ఇక ఎదురేలేదన్నట్లు కబ్జా కోరు,మరింత రెచ్చిపోయి ఏకంగా పొలం దున్ని భూమ్మీదకి రండి మీ అంత చూస్తానని బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేయడంతో పాటు తనకు అత్యంత సమీప బంధువు జిల్లా స్థాయి అధికారి పేరు చెప్పి మీ అంత చూస్తానని బెదిరిస్తున్నాడని ,రెండు రోజుల క్రితం తమ ఇంటి పైకొచ్చి బండ బూతులు తిట్టి,చంపుతామని బెదిరించారని, మా కుటుంబం మొత్తానికి జీవనాధారం అట్టి భూమిని తాహశీల్దార్ కి చెప్పి కన్నీటి పర్యంతమై తమ గోడు వెళ్ళబోసుకుని,విచారించి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఇట్టి విషయమై స్థానిక కొణిజర్ల మండల తాసిల్దార్ నారపోగు అరుణ బాధితులతో మాట్లాడి సమస్య తెలుసుకొని,చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని హామీఇవ్వడంతో నిరసన విరమించారు.కార్యక్రమంలో బాధ్యత కుటుంబ సభ్యులతో పాటు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎం గిరి,ఎస్.కె ఖాసిం,చల్లా ఉపేందర్ లు బాధితుల పక్షాన సంఘీభావం తెలిపారు.



## తాళ్లగూడెం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నల్లమోతు వెంకట నరసయ్య ఎన్నిక

**కామేపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నల్లమోతు వెంకట నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆశీస్సులతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు సమావేశమై నూతన కమిటీని ఎన్నికచే శారు.వర్కింగ్ ప్రెసిడెంట్ గా నల్లమోతు బుచ్చయ్య,వైస్ ప్రెసిడెంట్ గా బండారి రాజు,జనరల్ సెక్రెటరీగా వేముల రమేష్,సె క్రటరీ గా ఎస్.కె నాగుల్ మీరా,ఆర్గనైజింగ్ సెక్రటరీగా దాసరి రామకృష్ణ ఎన్నికయ్యా రు.కార్యవర్గ సభ్యులుగా నల్లమోతు నగేష్,పుచ్చకాయల రామకృష్ణ, వెనకపాటి నాగ య్య,నల్లమోతు వెంకటేశ్వర్లు,సింగం వీర బాబు,బొంగాని సత్యనారాయణ,పెరుగు నాగరాజు,సపవట్ దేవా,సలహాదారులుగా బొల్లు వెంకటేశ్వర్లు,పుచ్చకాయల అ ప్పారావు,పుచ్చకాయల వెంకటయ్య, పుచ్చకాయల ప్రభాకర్,వెనుకపాటి హను మంతు,కంపసాటి అచ్చయ్య,బాల బోయిన వేలాద్రి ఎన్నిక కావడం జరిగింది.ఏకగ్రీవ కమిటీ ఎన్నికకు కామేపల్లి సొసైటీ చై ర్మన్,టీపీసీసీ సభ్యులు పుచ్చకాయల వీర భద్రం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని నరసింహారావు,బొల్లు బాబు,సర్పంచ్ లకవత్ సునీత,మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష ్మయ్య కృషి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్,తోటకూరి శివయ్య, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు తదితరులు పాల్గొని నూతన కమిటీని సోమవారం అభినందించా రు.పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి,ప్ర భుత్వ పథకాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలని ఈ సందర్భంగా వారు పిలుపు నివ్వడం జరిగింది.



## ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు

**కామేపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలనుకామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపుడి రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి వేడుకలను మండల అధ్యక్షులు రాంబాబు లాంఛనంగా ప్రారంభించారు.జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంతరావు స్వీట్లు పం పిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీ ఎం భట్టి విక్రమార్క, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని పార్టీ శ్రేణులకు, అభిమానులకు వివరించారు.పండుగ వా తావరణం లో కోలాహలంగా నిర్వహించిన ఈ జన్మదిన వేడుకల్లో సర్పంచ్ లు ఇట్టా శ్రీనివాసరావు, గుగులోత్ భాష, కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నరస య్య, రాయల లక్ష ్మయ్య, సీనియర్ నాయకులు ఎడ్లపల్లి శేషగిరిరావు, ఏపూరి మల్లికార్జున్,సింగం వెంకన్న,నల్లమోతు రవి,జే.వెంకటేశ్వర్లు,కమటం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మండల అధ్యక్షుడు తోటకూరిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**కారేపల్లి,జూన్ 15 ప్రభాత వార్త**

సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియమితులైన తోటకూరి రాంబాబును మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్పంచులు,పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రమైన కారేపల్లి.స్థానిక సినిమా హాల్ సెంటర్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులుగా నియమితులైన తోటకూరి రాంబాబు నుకార్యకర్తలు,నాయకులు, సర్పంచులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని అన్నారు.సంక్షేమ పథకాలలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందజేస్తూ పార్టీ సమన్వయంతో ముందుండి నడిపించాలని అన్నారు.కార్యకర్తలు పార్టీ నాయకుల సమన్వయంతో పనిచేస్తూ..కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో తన శక్తి మీద పనిచేస్తానని ఈ సందర్భంగా తోటకూరి రాంబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి తిరుమలరావు,విష్ణువర్ధన్ రెడ్డి,అడ్డగోడ ఐలయ్య,ఎండి యాకూబ్ అలీ,సర్పంచులు రంజిత్ కుమార్,మేదరి ప్రతాప్ (టోనీ),హనుమంతరావు, హీరాలాల్,ఉండం రాఘవులు,మూతి వీరస్వామి, బాలు నాయక్,రాజు,మాత్రు తదితరులు ఉన్నారు.






## భారీగా నాటుసారా స్వాధీనం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి జానయ్య ఆదేశాల మేరకు అసిస్టెంట్ సూపర్నెంట్ కరంచంద్ ఆధ్వర్యంలో భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం పాతజిన్నెలగూడెం గ్రామ శివారులో ఎక్సైజ్ అధికారులు సోమవారం దాడి చేశారు ఈ దాడిలో సుమారు 2000 లీటర్ల నాటు సారాకు ఉపయోగించే పానకాన్ని స్వాధీన పరుచుకొని ధ్వంసం చేశారు నాటు సారా తయారుచేసినా విక్రయించినా కఠిన చర్యలు చేపడుతామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు ఈ దాడుల్లో భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహిమున్నీసాబేగం టాస్క్ ఫోర్స్ ఎస్సై గౌతమ్ పలువురు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు



## పెండింగులో రైతు భరోసా నిధులు ఇవ్వాలి

### రైతు సమస్యలపై గ్రీవెన్స్ లో వినతి పత్రం

**కారేపల్లి; జూన్ 15 ప్రభాతవార్త**

రైతులకు పెండింగ్ లో ఉన్న రైతు భరోసా నిధులు ప్రభుత్వం విడుదల చేయాలని రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ లో మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జ రామారావు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ప్రత్తి, మిర్చి, వరిఇతర విత్తనాలు సబ్సిడీ ధరలకు సరఫరా చేయాలని, డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా సహాయం అందించాలని, యూరియా కొరతను నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని యాప్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు, పెరిగిన ఎరువుల ధరలను తగ్గించాలని, కుంటలు చెరువుల కింద ఉన్న పంట కాలవలను మరమ్మతులు చేయాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్, సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర, వాసం భాస్కర్, మధుర కోల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు పునాది

**కారేపల్లి జూన్ 15 ప్రభాతవార్త**

తల్లిదండ్రులకు ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుండి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థ యందు సమూల మార్పులు చేసిందని నేడు విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు పునాదిగా మారాయని గాదెపాడు గ్రామ సర్పంచ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్ అన్నారు. సింగరేణి మండలంగాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోగాదెపాడు ఎంపియుపిఎస్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతోనే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బోధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉపేందర్ హెచ్ఎం మల్లేశ్వరరావు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్ ఆశా వర్కర్లు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మంత్రి బట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు సోమవారం దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు లక్ష్మీ ౖనగరం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి స్వీట్లు పంచి పెట్టుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మల్లు భట్టి విక్రమార్క చేసిన పాదయాత్ర ఎంతో దోహదపడిందన్నారు బడుగు బలహీన వర్గాల సమస్యలను లేవనెత్తడంలో భట్టి విక్రమార్క కృషిని అభినందించారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలను ఆయన అందించాలని వారు ఆకాంక్షి ంచారు అనంతరం లక్ష్మీ ౖనగరంలోని ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు



పుస్తకాలు పలకలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ నాయకులు పిలక వెంకట రమణారెడ్డి లంక శ్రీనివాసరావు వీరమాచినేని వినిల్ అన్నే సత్యనారాయణమూర్తి పలువురు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎంపీఓకి ఘన సన్మానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పంచాయతీ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ మండల పరిధిలోని కృష్ణ సాగర్ పంచాయతీ కార్యాలయాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాటివాణి,పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని సూచించారు. పారిశుద్ధం, మంచినీరు సౌకర్యం విద్యుత్ నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ధరల పెరుగుదలపై ఐద్వా ఆధ్వర్యంలో నిరసన

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :

పేదలందరికీ ఉచితంగా 14 రకాల నిత్యవసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించాలని ఐద్వా భద్రాచలం పట్టణ కార్యదర్శి డి.సీతలక్ష్మి ౖ డిమాండ్ చేశారు. రోజు రోజుకి పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలపై భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి డి.సీతాలక్ష్మి ౖ మాట్లాడుతూ... పచ్చిమాస్యాలో నెలకొన్న విద్య పరిస్థితులను సాకుగా చూపించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు అమాంతం పెంచేశారని అన్నారు. ఆ ప్రభావంతో అన్ని రకాల నిత్యవసర వస్తువులపై పడి ధరలు ఆకాశానికి అంటుతున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజల ఆదాయం పెరగటం లేదని అన్నారు. వేతనాలు పెరగక నిత్యాసరా వస్తువులు తో సహా కూరగాయల ధరలు సైతం మండిపోవడంతో పేదవాడి పూట గడవటం కష్టంగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న




వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని పేదలకు 12 రకాల నిత్యవసర వస్తువులు ఉచితంగా రేషన్ షాపుల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వాజ్ సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి జీవనజ్యోతి ఎం సుబ్బలక్ష్మి ౖ ఉస్తేల జ్యోతి పూర్ణ సీత పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్ కౌన్సిలింగ్

## - ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి

**భద్రాచలం ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రెటరీ సీతాలక్ష్మి ౖ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థుల కౌన్సిలింగ్ పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి అన్నారు. సోమవారం విద్యార్థినీ విద్యార్థులకు విద్యార్థినీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలకు అడ్మిషన్ కొరకు జరుగుతున్న కౌన్సిలింగ్ ప్రక్రియను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీసీ, బైపిసి, మొత్తం 400 సీట్ల గాను కిన్నెరసాని, దమ్మపేట గుండాల యు ఆర్ జె సి కళాశాలలకు 240 మంది బాలురకు, సుదిమల్ల, భద్రాచలం యు ఆర్ జె సి కళాశాలలకు 160 మంది విద్యార్థినిలకు పదవ తరగతిలో వచ్చిన మార్కుల మెరిట్ ప్రకారము కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించి కౌన్సిలింగ్కు వచ్చిన విద్యార్థిని, విద్యార్థులందరికీ గురుకుల జూనియర్ కళాశాలలో



చేరడానికి సీట్లు భర్తీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. కౌన్సిలింగ్ ప్రక్రియకు వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు మరియు విద్యార్థినిల తల్లిదండ్రులతో మాట్లాడి గురుకుల జూనియర్ కళాశాలలో సీట్లు దొరకడమే అదృష్టంగా భావించాలని ఏ సబ్జెక్టులో దొరికిన తప్పనిసరిగా అడ్మిషన్ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ మాధవి, వీరస్వామి పద్మావతి, హేమలత, శ్యామ్ కుమార్, సురేష్ కుమార్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు, కోడలు వేధింపుల నుంచి రక్షణ కల్పించాలి

- కలెక్టర్‌ను వేడుకున్న 85 ఏళ్ల వృద్ధురాలు...
- విచారణ జరపాలని ఆర్డీవోను ఆదేశించిన కలెక్టర్

కొత్తగూడెం, జూన్ 15 ప్రభాతవార్త:

కొత్తగూడెం కార్పొరేషన్ పాల్వంచ 34 వ డివిజన్ కరకవాగు గ్రామానికి చెందిన 85 ఏళ్ల వృద్ధురాలు భట్టు కోమి తన కొడుకు, కోడలు వేధింపుల నుంచి రక్షణ కల్పించి, తన ఆస్తి, పొలాన్ని తిరిగి ఇప్పించాలని జిల్లా కలెక్టర్ అంకిత్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమంలో ఆమె వినతిపత్రం సమర్పించారు. తనకు ముగ్గురు కుమారులు ఉన్నారని, వారిలో పెద్ద కుమారుడు భట్టు రామ్ దన్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారని తెలిపారు. తనను బాగా చూసుకుంటానని నమ్మబలికి ఇంటి స్థలం, నాలుగున్నర ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాలపై సంతకాలు తీసుకున్నాడని ఆరోపించారు. ఆ తర్వాత తనకు సరైన భోజనం కూడా పెట్టకుండా వేధింపులకు గురిచేస్తూ, దుర్భాషలాడుతున్నారని, తనపై దాడి చేస్తున్నారని వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేశారు. తనకు వచ్చే వృద్ధాప్య పింఛన్ డబ్బులను కూడా తీసుకుంటున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. తన భూమి, పింఛన్ డబ్బులు తిరిగి ఇప్పించి, కొడుకు-కోడలు వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని ఆమె కలెక్టర్‌ను కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ అంకిత్ వెంటనే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేశారు.




# వైద్య రత్న డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డికి ఘన సన్మానం

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో సుదీర్ఘకాలం పాటు విశేష వైద్య సేవలను అందించి, ప్రజల గుండెల్లో అపారమైన అభిమానాన్ని సంపాదించుకున్న ప్రముఖ వైద్యులు, వైద్య రత్న డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం సోమవారం భద్రాచలంలోని రాఘవనిలయంలో ఘనంగా జరిగింది. భద్రాచలం రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య రంగంలో ఆయన చూపిన అంకితభావం, నిరాడంబర వ్యక్తిత్వం, రోగుల పట్ల ఆయనకున్న కారుణ్య హృదయాన్ని వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గిరిజనులు, పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించే ఈ ఏజెన్సీ ప్రాంతంలో, నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రజలకు డాక్టర్ కోటిరెడ్డి గత 12 సంవత్సరాలుగా నాణ్యమైన వైద్యం అందించారని,వేలాది మంది రోగుల ప్రాణాలు కాపాడి, వారి గుండెల్లో నిలిచిన ఘనత ఒక్క కోటిరెడ్డికే దక్కుతుందని ప్రశంసించారు. కార్యక్రమం భద్రాచలం రెడ్డి భవన్ కన్వీనర్ మందపాటి సుధాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బోగాల శ్రీనివాస్ రెడ్డి, ఆడిట్ మెంబర్ జి.వి. రమణా రెడ్డి, సభ్యులు క్వెస్ట్ రాజా రెడ్డి, మారం వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా జరగగా బూసిరెడ్డి శంకర్ రెడ్డి, గాదె మాధవ రెడ్డి, బిలిపెల్లి రంగారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి.వి. రమణా రెడ్డి, మోర్తాల సిద్ధారెడ్డి, రామకృష్ణ రెడ్డి, సిపిఎం నేత బాల నర్సారెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ రామిరెడ్డి, అన్నెం కోటి రెడ్డి, బి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి,వైద్యులు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, సూర్య హాస్పిటల్ జయచంద్రా రెడ్డి, డాక్టర్ నరసింహ రెడ్డి, డాక్టర్ శేషారెడ్డి, డాక్టర్ యుగంధర్ రెడ్డి, డాక్టర్ సుకృత, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ పవన్ రెడ్డి, గీతా పావని, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సాయి తేజ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయానికి పుస్తకాల వితరణ

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :



భద్రాచలం శాఖా గ్రంధాలయానికి ఆధునిక పద్య సాహిత్యానికి సంబంధించి వివిధ రచయితలు, కవులు రాసిన 50 పుస్తకాలను గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు, ప్రముఖ రచయిత్రి చిట్టే లలిత గ్రంధాలయ పాలకుడు జానీ కి సోమవారం అందచేశారు. త్వరలో మరో 100 పుస్తకాలు గ్రంధాలయానికి అందజేస్తానని చిట్టే లలిత తెలిపారు. భద్రాచలం లైబ్రరీ అభివృద్ధికి గ్రంధ పాలకుడు జానీ చేస్తున్న విశిష్ట సేవలు అభినందనీయం అని కొనియాడారు. పుస్తకాలు వితరణ గా అందించిన చిట్టే లలిత కు గ్రంధ పాలకుడు జానీ, గ్రంధాలాయానికి వచ్చే పాఠకులు అభినందనలు తెలిపారు.

# విద్య, వైద్యం రంగాలకు సీఎస్ఆర్ నిధుల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- సిఎస్ఆర్ నిధులతో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం, జూన్ 15 ప్రభాతవార్త: జిల్లాలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని సింగరేణి, కేటీపీఎస్, నవభారత్, ఐటీసీ తదితర పరిశ్రమల ప్రతినిధులతో సీఎస్ఆర్ నిధుల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టాల్సిన కొత్త పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు పాఠశాలల్లో తరగతి గదుల అభివృద్ధి, ఫర్నిచర్, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వసతులు, డిజిటల్ విద్యా సౌకర్యాల ఏర్పాటు వంటి అంశాలకు సీఎస్ఆర్ నిధులను వినియోగించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలు, మౌలిక వసతులు, రోగుల సౌకర్యాల కల్పనకు పరిశ్రమలు సహకరించాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణకు అవసరమైన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అందుతున్న వినతులు, ఫిర్యాదులు, స్థానిక అవసరాల ఆధారంగా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సీఎస్ఆర్ నిధులను వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే పనులను ఎంపిక చేసి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ వేగవంతంగా అమలు చేయాలని చెప్పారు. గిరిజన, గుత్తికోయ ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీటి సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించిన కలెక్టర్, జిల్లాలోని అన్ని పరిశ్రమలు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. సీఎస్ఆర్ నిధుల వినియోగం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల ప్రతినిధులు తమ సంస్థల ద్వారా ఇప్పటివరకు చేపట్టిన సీఎస్ఆర్ కార్యక్రమాల వివరాలను వెల్లడించగా, భవిష్యత్తులో చేపట్టనున్న పనులపై చర్చించారు. ఈ సమావేశం లో సి పి ఓ సంజీవరావు, సంబంధిత శాఖల అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

# రక్తం ఇవ్వడం కాదు.. రక్తదాతలను తయారు చేయాలి

- ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు, ఎంవిఐ వెంకట పుల్లయ్య



కొత్తగూడెం, జూన్ 15 ప్రభాతవార్త: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు వెంకట పుల్లయ్య మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి యువత ముందుకు రావాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జేబీ బాలు మాట్లాడుతూ, "చేపలు పట్టి ఇవ్వడం కంటే చేపలు పట్టే విధానం నేర్పడం ఎంత ముఖ్యమో, రక్తం అడిగిన వారికి ఒకసారి సహాయం చేయడం కంటే వారి కుటుంబాలు, స్నేహితుల్లో రక్తదాతలను తయారు చేయడం మరింత గొప్ప సేవ" అని అన్నారు. రక్తదానం చేసే ప్రతి వ్యక్తి నిజమైన రక్త బంధువేనని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజేష్, జబ్బు, కమలాకర్, షాహిద్, రమేష్, గౌస్, సంపత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియా..

- ఆపేది ఎవరు..అంతా మా ఇష్టం

- యదేచ్ఛగా అక్రమ మట్టి తోలకాలు..

- పొలాల పేరిట అనుమతులు.. మార్కెట్లో అమ్మకాలు..



సుజాతనగర్ జూన్ 15 ప్రభాతవార్త: సింగభూపాలెం గ్రామం ఒకప్పుడు పచ్చని పొలాలు, నిండుగా ఉండే చెరువుతో కళకళలాడుతూ ఉండేది. కానీ, గత కొద్దిరోజులుగా ఆ ఊరి ప్రశాంతతను జేసిబిల మోతలు, టిప్పర్ల శబ్దాలు మింగేస్తున్నాయి.ఆపేదెవ్వరు.. అంతా మా ఇష్టం.. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా చెరువును తవ్వేస్తున్నాడు. "ఊరి చెరువును ఇలా గుల్ల చేస్తే రేపు వర్షాలు పడితే నీళ్లు ఎలా నిలుస్తాయి?" అని అడిగిన పాపానికి, ఎదురు తిరిగిన ఊరి పెద్దలపై కాంట్రాక్టర్ మనుషులు రెచ్చిపోతున్నారు. ఎవడ్రా మమ్మల్ని ఆపేది? అంతా మా ఇష్టం.. పైన అధికార పార్టీ పెద్దల హస్తం ఉంది అనే విధంగా వ్యవహరించడంతో సామాన్య ప్రజలు భయంతో వెనకడుగు వేస్తున్నారు..యదేచ్ఛగా అక్రమం మట్టి తోలకాలురాజకీయ అండదండలు చూసుకుని మైనింగ్, రెవెన్యూ అధికారులకు లంచాలు మేపడంతో కాంట్రాక్టర్ ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఎలాంటి పర్యావరణ నియమాలను పాటించకుండా, నిబంధనలను తుంగలో తొక్కి యదేచ్ఛగా అక్రమ మట్టి తోలకాలు ప్రారంభించారు. ఊరి నడిబొడ్డు నుండి వెళ్లే భారీ టిప్పర్ల వల్ల రోడ్లన్నీ ధ్వంసమైపోయాయి. ఊరంతా దుమ్ము కొట్టుకుపోతోంది. సింగభూపాలెం చెరువు నుండి పగలు రాత్రి తోలకాలు..ఒకప్పుడు ఊరి దాహార్తిని తీర్చిన సింగభూపాలెం చెరువు నుండి పగలు రాత్రి తేడా లేకుండా నిరంతరాయంగా తోలకాలు సాగుతూనే ఉన్నాయి. పగటిపూట ఒక రెండు జెసిబిలు పనిచేస్తే, రాత్రి వేళల్లో ఐదారు జెసిబిలు పెట్టి చెరువు గుండెను తవ్వేస్తున్నారు. వందల సంఖ్యలో టిప్పర్లు రాత్రంతా ఊరిని ఊపేస్తుండటంతో గ్రామస్తులకు నిద్ర కరువైంది. చెరువు భూగర్భ జలాల మట్టం పడిపోతుండటంతో ఊరి బావులన్నీ ఎండిపోవడం మొదలయ్యాయి. పొలాల పేరిట అనుమతులు. బహిరంగ మార్కెట్లో అమ్మకాలు.. సుజాతనగర్ చుట్టుపక్కల ఉన్న కొందరు అమాయక రైతుల పొలాల చదును పేరిట, ప్రభుత్వ పనుల కోసం అంటూ అనుమతులు సృష్టించారు. తీరా ఆ మట్టిని మాత్రం అక్కడికి కాకుండా, నగరంలో కొత్తగా కడుతున్న రియల్ ఎస్టేట్ వెంచర్లకు, కమర్షియల్ బిల్డింగుల బేస్‌మెంట్లు నింపడానికి బహిరంగ మార్కెట్లో భారీ ధరలకు అమ్ముకాలు సాగిస్తున్నారు. లక్షల విలువైన ప్రభుత్వ సంపద కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్తోంది.నీరు, మట్టి ప్రకృతి ఇచ్చిన ఆస్తులు. వాటిని కొల్లగొట్టాలని చూస్తే ఊరుకునేది లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

# గ్రామపంచాయతీకి శాశ్వత భవన నిర్మాణం చేయాలి...

చుంచుపల్లి, జూన్ 15 ప్రభాతవార్త: మండలంలోని ఎన్కే నగర్ బాదావత్ తండా గ్రామపంచాయతీకి శాశ్వత భవనం, స్థలం మంజూరు చేయాలని కోరుతూ సర్పంచ్ బాదావత్ శ్రీకాంత్ జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరితగతిన విడుదల చేపియ్యాలని లని కోరుతూ జిల్లా కలెక్టర్కి మరో వినతిపత్రం సమర్పించడం జరిగింది. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, అధికారులు సహకరించాలని కోరారు.




# "అమ్మ పేరు తో ఒక్క మొక్క"



లక్ష్మీదేవిపల్లి, జూన్ 15 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణతో పాటు తల్లి ప్రేమను స్మరించుకుంటూ, "అమ్మ పేరు తో ఒక్క మొక్క" అనే వినూత్న కార్యక్రమానికి బావోజీతండా గ్రామంలో ఆటో బజాజ్ షోరూం మార్కెటింగ్ మేనేజర్ శ్రీ వాంకుడోత్ హనుమంతు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరుతో ఒక మొక్క నాటి, దానిని సంరక్షిస్తూ ప్రకృతికి సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మంచి కార్యక్రమం విజయవంతం కావాలని, మరెందరికో ఆదర్శంగా నిలవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

# గరీబుపేటలో వందరోజులు పని పూర్తి...

- చివరి రోజు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్నకు సన్మానం...



సుజాతనగర్, జూన్ 15 ప్రభాతవార్త: సుజాతనగర్ మండలంలోని గరీబ్పేట పంచాయతీలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం 100 రోజుల పని సోమవారంతో పూర్తి అయింది. సోమవారం చివరి రోజు కావడంతో పని ప్రదేశంలో ఉపాధి హామీ పనులు చేయిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ తుంపూరి వెంకన్న తో పాటు మేట్ అమ్ముల శ్రీనులకు శాలువ కప్పి సన్మానించారు. పంచాయతీలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజుల పని కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న ఎంతో నిబద్ధతతో పనిచేశారని, ఈ ఏడాది కొత్తగా బయోమెట్రిక్ విధానంతో ఉపాధి హామీ కూలీల ఇబ్బందులు పడకుండా వారికి అర్థమయ్యేలా వివరిస్తూ ప్రతిరోజు ఆబ్సెంట్ కాకుండా కూలీలు పని ప్రదేశానికి వెళ్లేలా ప్రత్యేక చొరవ చూపి క్షేత్రస్థాయిలో తన కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వర్తించారని సిపిఐ గరీబ్ పేట శాఖ కార్యదర్శి రాంబాబు కొనియాడారు. ఎంతో ఓపికతో కూలీల సందేహాలను నివృత్తి చేస్తూ అధికారులు సూచించిన ప్రకారం కొలతలు వేసి ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ప్రతి ఒక్కరు వందరోజుల పని పూర్తిచేసుకునేలా తన వంతు సహకారం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి రామకృష్ణ, నున్న లక్ష్మయ్య, భీమనబోయిన పెద్ద వెంకన్న, కుమారస్వామి, అమ్ముల లింగయ్య, నర్సింగ్ లింగయ్య, గ్రామ పెద్దలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ లేక ఇబ్బందులు..

- కలెక్టర్‌ను ఆశ్రయించిన గ్రామస్తులు

పాల్వంచ టౌన్ ,జూన్ 15,ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామంలో ప్రతి ఏడాది వర్షాకాలంలో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని గ్రామ యువకుడు ముత్యాల వెంకటేష్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోతుందని, దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు పాఠశాలకు వెళ్లలేకపోతుండగా, గర్భిణీ మహిళలు, వృద్ధులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అలాగే బైకులు, పశువులు, అత్యవసర సేవల వాహనాలు కూడా గ్రామంలో సంచరించలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిల్వ నీటి కారణంగా దోమలు పెరిగి గ్రామ ప్రజలు వివిధ ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు.ఈ సమస్యపై ఇప్పటికే సర్పంచ్, ఎంపీడీవోతో పాటు సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని వెంకటేష్ పేర్కొన్నారు.అందువల్ల గ్రామంలో వెంటనే పరిశీలన చేపట్టి శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, రోడ్డు మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

**- అన్న వితరణ రక్తదాన శిబిరాల ఏర్పాటు**

**- పట్టణంలో భారీ బైక్ ర్యాలీ**

మధిర జూన్ 15 ప్రభాతవార్త:



మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం కేశవ్ భవన్ లో పట్టణ మండల అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు పారుపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారీ కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీని పట్టణంలో నిర్వహించి స్థానికంగా ఉన్న పలు వృద్ధాశ్రమాలు అనాథ శరణాలయాలలో ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి లో అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని పలు దేవాలయాలలో భట్టి విక్రమార్క పేరుతో ప్రత్యేక పూజలను నిర్వహించి ఆలయాల వద్ద అన్న వితరణ చేపట్టారు.



యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి తల సేమియా వ్యాధిగ్రస్తుల సహాయానికి సేకరించిన రక్తాన్ని అందజేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించి అన్న వితరణ రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మండుతో ఒక సుధాకర్ నాగరాణి దంపతుల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో జన్మదిన వేడుకలను నిర్వహించి సంబరాలు చేశారు. అలాగే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటుచేసిన అన్న వితరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

**- మున్సిపల్ చైర్పర్సన్ ఆధ్వర్యంలో**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత రామన్నాథ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. కమిషనర్ సామ్యూల్ ఇజ్రాయిల్ పాల్ కౌన్సిలర్లు కార్యాలయ సిబ్బంది అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మధిర శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న వితరణ కార్యక్రమాన్ని చైర్పర్సన్ నిర్వహించారు.




# జనగణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఎన్యుమరేషన్ చెల్లించాలి: టియస్ యుటిఎఫ్

**బోనకల్, ప్రభాతవార్త:** గతంలో సమగ్ర కుటుంబ సర్వే విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఎన్యుమరేషన్ పైకమును చెల్లించాలని అదేవిధంగా జనగణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్స్ జారీ చేయాలని, జనగణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషకం ఇవ్వాలని మండల తాసిల్దార్ కార్యాలయ గణాంక అధికారి షేక్ నజీర్ కు టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాడు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగ్లోతు రామకృష్ణ, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాలరావు, మండల కోశాధికారి పి. నరసింహారావు, మండల నాయకులు బాణోతు.రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్రసింహ, రేకం శీను, హరికృష్ణ, నాగ మహేష్, ఎం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న డబ్బులు వెంటనే ఇవ్వాలి

**- డొంక ఆక్రమణలను తక్షణమే తొలగించాలి**

**- తాసిల్దార్‌కు రైతుల వినతిపత్రం**

మధిర జూన్ 15 ప్రభాతవార్త:



రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు కు తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి మందడపు ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో రైతులు నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. నెలలు గడుస్తున్న మొక్కజొన్న రైతుల ఎకౌంట్లోకి ఇంకా ప్రభుత్వం చెల్లించాల్సిన డబ్బులను చెల్లించకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పెట్టుబడులకు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేసే పరిస్థితి వస్తుందని కాబట్టి రైతులందరికీ వెంటనే మొక్కజొన్న అమ్మకపు డబ్బులును ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు సరిపడా యూరియా డిఎపి వంటి ఎరువులను అందుబాటులో ఉండేటట్టు చూడాలని అన్నారు. కల్తీ విత్తనాలను పురుగుమందులను అరికట్టాలని కోరారు. ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసాను ఈ సీజన్ ప్రారంభంలోనే అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ బాధిత రైతులను సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**- డొంక రోడ్డు ఆక్రమణను అడ్డుకోవాలి..**

ఎండపల్లి రెవెన్యూ పరిధిలోని చెన్నారం నుండి మల్లారం వెళ్ళు డొంక రోడ్డు ఆక్రమణకు గురైంది దానిని వెంటనే సర్వే చేసి రోడ్డు నిర్మించాలని తాసిల్దారును రైతులు కోరారు. వ్యవసాయ పనులు ప్రారంభమైన నేటి నుండి రోడ్డు ఆక్రమణకు గురి కావడం వల్ల రైతులు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నట్లు తెలిపారు. ఈ విషయమై తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు వెంటనే స్పందించి రోడ్డు సర్వే చేయించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకంచర్ల జామలమ్మ గొల్లమందల పెంట గుంటుపల్లి మురళి గొల్లమందల భూషణం గొల్లమందల లక్ష్మ్మ దారిల్లి కృష్ణారెల్లి వెంకటిదారెల్లి అంజిదారెల్లి జోల గంధం ఏసోబుమోదుగు వరప్రసాద్‌కోట సీతారావ గంధం యాకోబు గొల్లమందల స్వామి కంబగిరి రవీంద్రబాబు తుమ్మలపల్లి పుల్లయ్య రాజేష్ తుళ్లూరి అప్పారావుకర్నాటి కోటేశ్వరరావు కర్నాటి మోహన్రావు గుంటుపల్లి వంశీ గుంటుపల్లి సాయి ఇతర రైతులు పాల్గొన్నారు.

# నేనేమీ పాపం చేశాను....

**- కాళ్లు అరిగేలా ప్రదక్షిణలు చేసిన ఫలితం లేదు...**

**- సర్వీస్ ఇచ్చారు... కలెక్షన్ ఇవ్వలేదు...**

**- అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం**

**- దిక్కుతోచని స్థితిలో ఓ నిరుపేద రైతు ఆవేదన...**

చింతకాని ప్రభాతవార్త జూన్ 15:



నేనొక నిరుపేద రైతును.. రెక్కాడితే గాని డొక్క నిండే కుటుంబం మాది.. నాకున్న ఒక్క ఎకరం పది కుంటల పొలానికి కరెంటు సరఫరా కోసం డిడి కట్టి ఐదేళ్ల అవుతున్న కనీసం సరఫరా ఇవ్వలేదు కానీ యధావిదంగా బిల్ వస్తుంది ..ఇదేమిటని విద్యుత్ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా కానీ కనీసం పట్టించుకునే పాపాన పోలేదు నేనేం పాపం చేశాను నాకు ఈ శిక్ష అంటూ ఓ నిరుపేద రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్న దుస్థితి మండలంలోని లచ్చగూడెం గ్రామంలో దాపురించింది..బాధిత రైతు తెలిపిన వివరాలు మేరకు లచ్చగూడెం గ్రామానికి చెందిన అమర్లపూడి అబ్రహం అనే నిరుపేద రైతు తనకి ఉన్నటువంటి ఒక్క ఎకరము పది కుంటల పొలంలోకి విద్యుత్ సరఫరా కోసం 2001 లోనే డిడి కట్టినానని అలా డీడీ కట్టి నేటికీ ఆరేళ్లు గడుస్తున్న కానీ ఇంతవరకు కరెంటు సరఫరా ఇవ్వకపోగా బిల్లు వస్తుందని ఆక్రందన వ్యక్తం చేస్తున్నాడు అంతేకాకుండా ఇట్టి విషయంపై విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా చెవిటోడు ముందు శంఖం ఊదినట్లు ఉంద తప్ప ఏ మాత్రం కనికరించట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అదే విధంగా కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేసిన గాని ఫలితం లేకుండా పోయిందన్నారు సర్వీస్ నెంబర్ వచ్చినా గాని విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోగా ఇదేమిటని అడిగితే సమాధానం చెప్పే నాధుడే లేడాన్నారుఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నా యొక్క సమస్యను పరిష్కరించి నాకు విద్యుత్ సరఫరా కల్పించి ఇప్పటివరకు వాడుకోకుండా ఉన్నటువంటి బిల్లుని తీసివేయాలని విజ్ఞప్తి చేశారు...

# అంబరాన్నంటిన "భట్టి "జన్మదిన సంబరాలు...

**- మండల కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు**

**- ఉత్సాహంగా పాల్గొన్న యువకులు కాంగ్రెస్ శ్రేణులు...**

**- అన్నదానం చేసిన వందనం సర్పంచ్ ఆవుల..**

**- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన వైనం...**

**- ఆనందోత్సవాలలో మునిగి తేలిన కాంగ్రెస్ శ్రేణులు...**

చింతకాని ప్రభాతవార్త జూన్ 15:





మధిర శాసన సభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా చింతకాని మండల కేంద్రంలో సంబరాలు అంబరాన్నంటాయి భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం ఎదురుగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతంగా ముగిసింది ఈ రక్తదాన శిబిరంలో మండలంలో నుంచి 26 గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తాన్ని దానం చేశారు తలెసీమియా వ్యాధిగ్రస్తులకు దానం చేసిన రక్తాన్ని అందించడం జరుగుతుందని రక్తదాన శిబిర నిర్వాహకులు తెలిపారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం సుడా చైర్మన్ పువ్వల దుర్గాప్రసాద్, యువజన జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు ఖమ్మం ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ పార్టీ మండల అధ్యక్షులు కన్నెబోయిన గోపి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి యూత్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ ,నాయకులు కూరపాటి కిషోర్ బందెల నాగార్జున షేక్ అబ్దుల్ నబీ సర్పంచులు ఆవుల నాగేశ్వరరావు కిలారు మనోహర్ ఓర్స్ వీరభద్రం తోటకూరి పానకాలరావు మరిది రామకృష్ణ యువజన అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# 50శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**- జిల్లా విద్యాశాఖ ఏడీకి టీయూడబ్ల్యూజే (టీజెఎఫ్) వినతి**



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 15 ప్రభాతవార్త:**
జర్నలిస్టుల పిల్లల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, వారి చదువులకు ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే (టీజెఎఫ్) హెచ్ 143 యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్, ఎండి షఫీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ ఏడీ శంభూ ప్రసాద్‌కు సోమవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ... ప్రజలకు నిరంతరం సమాచారాన్ని అందించే క్రమంలో జర్నలిస్టులు ఎన్నో సవాళ్లను, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న విద్యా ఖర్చుల కారణంగా జర్నలిస్టుల కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఎయిడెడ్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఈ అంశంపై సానుకూలంగా స్పందించి, జర్నలిస్టుల సంక్షేమానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల వినతిపై జిల్లా విద్యాశాఖ ఏడీ శంభూ ప్రసాద్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీకి సంబంధించి జిల్లాలోని ఆయా పాఠశాలకు జర్నలిస్టుల పిల్లల పేరు మీద త్వరలోనే స్పష్టమైన ఆదేశాలు (ఆర్డర్స్) జారీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. విద్యాశాఖ ఏడీ ఇచ్చిన ఈ హామీ పట్ల టీయూడబ్ల్యూజే నాయకులు, స్థానిక జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజెఎఫ్) హెచ్ 143 యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అచ్చిన ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కాగితపు వెంకటేశ్వర్లు, టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, ప్రచార కార్యదర్శి కృష్ణంరాజు, ప్రతినిధులు కృష్ణారావు, ప్రవీణ్, శామ్, నరేష్, సూరి, ఫహీమ్, సురేష్, మొగిలి, రాము, షకీల్, రబ్బాని, రాందాస్, లక్ష్మణ్, మురళి, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# లతాదేవి మృతికి కొత్వాల సంతాపం...



**పాల్వంచ టౌన్, జూన్ 15 ప్రభాతవార్త:**
పాల్వంచ సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు వంకాయలపాటి మురళీకృష్ణ (లేటు) సతీమణి లతాదేవి అనారోగ్యంతో మరణించారు. పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని ఆమె నివాసంలో భౌతికకాయానికి డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, నల్లమల్ల సత్యం, కాపా శీను, పట్టణ ప్రముఖులు వట్టి కొండ లక్ష్మీపతి, కట్టా వెంకటనారాయణ, చనమోలు శ్రీను, షఫీ, దేవ భక్తుని గాంధీ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ






**కొత్తగూడెం టౌన్, జూన్ 15 ప్రభాతవార్త:**
హైదరాబాద్‌లోని గౌలిపురాలో ఈ నెల 13, 14 తేదీలలో నిర్వహించిన అండర్15 రాష్ట్రస్థాయి బాల, బాలికల బాక్సింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. 33 కేజీల విభాగంలో టీ. మణికంఠ రజత పతకం, 70 కేజీల విభాగంలో ఎ. జోనతన్ రజత పతకం, 70+ కేజీల విభాగంలో కె. సోహిత్ చంద్ర రజత పతకం సాధించారు. అలాగే 40 కేజీల బాలికల విభాగంలో కె. భావన కాంస్య పతకాన్ని గెలుచుకుంది. రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా క్రీడాకారులు సాధించిన ఈ విజయంపై కోచ్ శ్రీనివాస్ మట్టపర్తి మానస హర్షం వ్యక్తం చేశారు. విజేతలను జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి, మట్టపర్తి రమేష్ అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షి ంచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో సాధించిన ఈ విజయాలు జిల్లాకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ఫార్మసీ అధికారుల పాత్ర కీలకం...

**- ప్రోగ్రాం ఆఫీసర్లు, ఫార్మసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం రాథోడ్**



**కొత్తగూడెం, జూన్ 15 ప్రభాతవార్త:**
జిల్లాలో ప్రోగ్రామ్ ఆఫీసర్లతో పునఃశ్చరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పల్స్ పోలియో ఈనెల 28న ఉన్నందున దానికి సంబంధించిన సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు అదేవిధంగా మొదటి రోజు బూత్ ఆక్టివిటీ, రెండవ, మూడవ రోజు గృహ సందర్శనలు చేయడం గురించి చర్చించడం జరిగినది. ఈ నెల 19న వరల్డ్ సికిల్ సెల్ ఎనీమియా దినోత్సవం సందర్భంగా జిల్లాలో సికిల్ సెల్ ఎనీమియా, తలసీమియా, రక్త కణ లోపాలు ఉన్న వారిని గుర్తించి స్క్రీనింగ్ చేయుట, క్యాంపులు నిర్వహించడం గురించి మాట్లాడడం జరిగినది. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది కొరత ఉన్నందున వాటిని అధిగమించడానికి ఒక పటిష్ట ప్రణాళికను తయారు చేయుట గురించి వివరించడం జరిగినది..డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ జిల్లా ఫార్మసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల నిర్వహణ, నిల్వ, పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. గడువు ముగిసిన మందులు, వినియోగానికి అనర్హమైన మందుల రికార్డులు, డిస్కార్డ్ చేసిన మందుల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వ్యాక్సిన్లు, ఫార్మసీ మందుల కోసం ప్రత్యేక స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలని, వేగంగా వినియోగమయ్యే, తక్కువగా వినియోగమయ్యే మందులపై ఎప్పటికప్పుడు విశ్లేషణ చేపట్టి అవసరమైన మేరకు నిల్వలను నిర్వహించాలని సూచించారు. రోగనిరోధక టీకాల కార్యక్రమంలో ఉపయోగించే వ్యాక్సిన్లను నిర్దేశిత ఉష్ణోగ్రత వద్ద భద్రపరచడంతో పాటు కోల్డ్ చైన్ నిర్వహణను కచ్చితంగా పాటించాలని తెలిపారు. వ్యాక్సిన్ల నాణ్యతను కాపాడేందుకు కోల్డ్ చైన్ నిర్వహణలో ఎటువంటి నిరక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. అలాగే మందుల కొనుగోలు, స్వీకరణ, పంపిణీ, నిల్వలకు సంబంధించిన అన్ని లావాదేవీలను ఈఔషధి పోర్టల్ లో సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య సంస్థల్లో అవసరమైన మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ఫార్మసీ అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్వో కొత్తగూడెం డాక్టర్ సాయి కళ్యాణ్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ప్రతాప్ ,డాక్టర్ దినేష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ హరీష్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి ్మ ,డిపిఎమ్ఓ మోహన్, సిహెచ్ఓ నాగభూషణం, జిల్లా ఫార్మసీ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ప్రజలకు సత్వర సేవలందించడమే లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, జూన్ 15 ప్రభాతవార్త:**
ఐ డి ఓ సి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్ఓ పద్మావతితో కలిసి ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, మౌలిక సదుపాయాలు, రెవెన్యూ మరియు ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష యమని అన్నారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల సమస్యలను కేవలం నమోదు చేయడం కాకుండా, వాటి పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే సమస్యల పరిష్కారం వేగవంతమవుతుందని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేదా నిరక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. వెంటనే పరిష్కరించగల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పించడం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని అన్నారు . ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించడం లక్ష యమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. టేకులపల్లి మండలం మొక్కంపాడు తండాకు చెందిన భూక్య సుమన్ తాను జన్మతః దివ్యాంగుడినని, అద్దె ఇంటిలో నివసిస్తూ జీవనం సాగించడం కష్టతరంగా మారిందని, ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన బట్ట కృష్ణవేణి తన కుమార్తె దివ్యశ్రీ ఆరో తరగతి ప్రవేశం కోసం గురుకుల ప్రవేశ పరీక్ష రాసినప్పటికీ సీటు రాలేదని, తమ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, ప్రైవేట్ పాఠశాలలో చదివించే స్థోమత లేదని పేర్కొంటూ గురుకుల పాఠశాలలో సీటు మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. సుజాతనగర్ మండలం చిమ్న తండా గ్రామానికి చెందిన భూక్య సేవ తన తండ్రి 2010లో మరణించారని, మరణ ధ్రువీకరణ పత్రం కోసం పలుమార్లు మీ సేవలో దరఖాస్తు చేసినప్పటికీ తిరస్కరణకు గురవుతోందని తెలిపారు. ములకలపల్లి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన స్వప్న తనకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, పూర్తిగా వర్షాధార సాగుపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నానని, బోరు మరియు విద్యుత్ సదుపాయం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. ఇల్లందు మండలం ధనియాలపాడు గ్రామ పరిధిలోని బాలాజీ తండాకు చెందిన భానోత్ అనూష తనకు సంబంధించిన రెండు వేర్వేరు భూముల భూభారతి రిజిస్ట్రేషన్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యల కోసం సంబంధిత ధరణి అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం జూన్ 15, ప్రభాతవార్త:**

ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ కాంగ్రెస్ ఆర్గనైజర్ సాగుర్తి ఫిలిప్ గ్రామంలోని సర్వే నెంబర్ 188, 190, 119 లో ఎస్సీ ఎస్టీ వారు తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేస్తున్నారని, వీరికి వ్యవసాయ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 32వ వార్డు బొక్కల గడ్డకు చెందిన టి.ఉమా రాణి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజర్ల మండలం మల్లుపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన కె.రమేష్ బాబు తనకు సర్వే నెంబర్ 24/హెచ్/6 లో 2 ఎకరాల 31 గుంటల భూమి ఉందని సీతారాం బంజర మేజర్ కాలువ నుండి మా పొలంకి పంట కాలువ ఉందని, పై భాగంలో ఉన్న రైతులు కాలువను ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని సాగునీరు రావడం లేదని, తమకు కాలువ సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం మోతీనగర్ కు చెందిన కే.వెంకట కృష్ణ తమ ఇంటికి మిషన్ భగీరథ పైప్ లైన్, రోడ్డు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం బొక్కలతండా గ్రామానికి చెందిన ఏ. రామారావు తన ఇంటి స్థలంలో 2 విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వీటి వల్ల ఇంటినిర్మాణానికి ఆటంకం కల్గుతున్నందున ఆ స్తంభాలు తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్ఈ టిజి ఎన్పిడిసిఎల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వరద నష్ట నివారణకు పటిష్ట కార్యాచరణ

**- ప్రాణ, ఆస్తి నష్ట నివారణే ప్రధాన లక్ష్యం**

**- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**- వరదల అనంతరం వ్యాధుల నివారణకు ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలి**

**- వరద విపత్తుల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం జూన్ 15, ప్రభాతవార్త:**

రానున్న వర్షాకాలంలో వరద నష్ట నివారణకు పటిష్ట కార్యాచరణ చేయాలని, అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరద విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ..2024 లో జిల్లాలో సంభవించిన భారీ వరదలను దృష్టిలో ఉంచుకొని, ముందస్తు సన్నద్ధతపై కార్యాచరణ చేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో ముందస్తు సిద్ధతే ప్రాణ నష్టాన్ని తగ్గించే మార్గమని అన్నారు. వరదలు ముందస్తు హెచ్చరికలు లభించే విపత్తులని, సరైన ప్రణాళికతో సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. వరదల సమయంలో ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడమే ముఖ్య బాధ్యత అని అన్నారు. మానవ ప్రాణాలు, పశువుల ప్రాణనష్టం జరగకుండా చూడడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి దానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలు కీలకంగా పనిచేయాలని పేర్కొన్నారు. మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించి నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. 1077 టోల్ ఫ్రీ నంబర్‌ను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. అత్యవసర సమయాల్లో వెంటనే సమాచారాన్ని అందించేందుకు సంబంధిత అధికారుల కాంటాక్ట్ బుక్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ముంపుకు గురయ్యే గ్రామాలు, ప్రభుత్వ సంస్థలు, సంబంధాలు తెగిపోయే గ్రామాల జాబితా, కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇళ్ల వివరాలు ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ఎన్ని కుటుంబాలను తరలించాల్సి వస్తుందో, ఎన్ని పునరావాస కేంద్రాలు అవసరమవుతాయో, అందులో అవసరమైన సౌకర్యాలు ఏమిటో అన్న వివరాలతో ముందస్తు నివేదికలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రతి మండలంలో ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీఓ, తహసీల్దార్, పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు సభ్యులుగా మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా మండలాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. పాత ఇళ్లు కూలిపోవడం వల్ల ప్రాణనష్టం సంభవిస్తున్నందున కూలిపోయే ప్రమాదంలో ఉన్న భవనాలను ముందుగానే గుర్తించి నోటీసులు జారీ చేయాలని సూచించారు. వరద నీరు ప్రవహించే కల్వర్టులు, క్రాస్ రోడ్లు, లోతట్టు రహదారుల వద్ద ప్రజలు దాటేందుకు ప్రయత్నించి ప్రమాదాలకు గురవుతున్నారని, అలాంటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి వరదల సమయంలో పూర్తిగా మూసివేయాలని తెలిపారు. ప్రజలు దాటరాదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు కాపలా సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వల్ల కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రతి మండలంలో భారీ చెట్లను గుర్తించి కొమ్మలు తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండలంలో వుడ్ కట్టింగ్ యంత్రం అందుబాటులో ఉండాలని తెలిపారు. వర్షాకాలంలో పెచ్చులు ఊడిపోయే ప్రమాదంలో ఉన్న పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి ప్రమాదకర గదులను వినియోగించరాదని సూచించారు. ముంపుకు గురయ్యే పాఠశాలల విషయంలో స్థానిక పరిస్థితులను బట్టి సెలవులు మంజూరు చేయాలని తెలిపారు. లోతట్టు, దూర ప్రాంత గ్రామాలు, కట్ ఆఫ్ గ్రామాలను ముందుగానే గుర్తించి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అవసరమయ్యే వారికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వరదల అనంతరం వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. గత అనుభవాల ఆధారంగా ముంపు గ్రామాలు, ప్రమాద ప్రాంతాలను గుర్తించి సమీపంలోనే పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తాళ్లు, టార్చ్‌లైట్లు, బోట్లు వంటి అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఒక కేంద్రంలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మండలంలో మంచి ఈత తెలిసిన వ్యక్తుల జాబితా సిద్ధంగా ఉంచాలని సూచించారు. విపత్తు సమయంలో హీరోలాగా ప్రవర్తించడం ప్రమాదాన్ని పెంచుతుందని, వాలంటీర్లు క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు. ముందస్తు సిద్ధతతో 99 శాతం ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. వాగులు, చెరువులు, ఎగువ జిల్లాల నీటి మట్టాలు, ట్రిగ్గర్ పాయింట్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వాగులతో అనుసంధానమైన చెరువుల నీటి మట్టాలను కూడా క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. కలెక్టర్ ఈ సందర్భంగా మండలాలు, మునిసిపాలిటీల వారీగా గత వరదల్లో సంభవించిన నష్టాలు, వాటిని ఎదుర్కొన్న తీరు, రాబోయే వర్షాకాలంలో సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డీఆర్వో సిహెచ్. రామ్మూర్తి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# సొంతింటి కలకు ప్రభుత్వ అర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలి**

**- వేగంగా నిర్మాణ పనులు జరిగేలా సమన్వయంగా అధికారులు చర్యలు చేపట్టాలి**

**- వెలుగుమట్ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, జూన్ 15, ప్రభాతవార్త:**



వెలుగుమట్ల లబ్దిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోని, త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. సోమవారం వెలుగుమట్ల లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులతో నిర్మాణంలో ఉన్న ఇండ్ల ప్రస్తుత పరిస్థితుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాల పనుల పై పలు సూచనలు చేశారు. నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల దశలను ప్రత్యక్షంగా పరిశీలించి, లబ్ధిదారులకు ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను వేగవంతం చేసేలా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ..నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయని, పునాదులు, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత, స్లాబ్ దశలో, నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత మొత్తంగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ అర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించుటకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అన్నారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు కొనసాగించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పనులు ఆలస్యం కాకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేసి లబ్ధిదారులకు గృహాలను ప్రారంభోత్సవం కు సిద్దం చేయాలని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుల డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు

- సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్య పోరాటాలు
- ఇప్పటికే సమ్మె నోటీసు ఇచ్చాం
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్




**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15:**
సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సింగరేణి సంస్థ యాజమాన్యానికి పద్ధతి ప్రకారం 31 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును అందజేసినట్లు ఈ డిమాండ్లు పరిష్కరించకపోతే సింగరేణి లో భారీ సమ్మె తప్పదు అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా బొగ్గు గనుల్లో పర్యటించిన అనంతరం మణుగూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 8వ తేదీన యూనియన్ తరఫున యాజమాన్యానికి పద్ధతి ప్రకారం 31 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును, వినతి పత్రాన్ని అందజేసినట్ల తెలిపారు. సింగరేణి కార్మికుల ప్రయోజనాలే ధ్యేయంగా తాము ఈ నోటీసు ఇచ్చామని, యాజమాన్యం వెంటనే స్పందించి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఒకవేళ యాజమాన్యం నిరక్ష      ్య ధోరణి అవలంబిస్తే సింగరేణి వ్యాప్తంగా ఉన్న మిగతా కార్మిక సంఘాలను కూడా కలుపుకొని బొగ్గు గనుల ఉత్పత్తిని స్తంభింపజేసేలా ఉమ్మడి పోరాటానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. కార్మికుల ఆరోగ్య భద్రత దృష్ట్యా మెడికల్ బోర్డును నిరంతరం కొనసాగించాలన్నారు.సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల మార్ పేర్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలన్నారు. కోల్ ఇండియాలో కార్మికులకు అమలు చేస్తున్న రిఫండ్ విధానాన్ని సింగరేణిలోనూ యథాతథంగా అమలు చేయాలన్నారు. సింగరేణి సంస్థకు ప్రభుత్వం నుండి రావాల్సి న రూ. 56,000 కోట్ల భారీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇప్పించి, సంస్థను ఆర్థికంగా ఆదుకోవాలి. "కార్మికుల చెమట చుక్కతో నడిచే సింగరేణిని కాపాడుకోవడానికి, వారి హక్కుల సాధన కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం అని అన్నారు. యాజమాన్యం తాత్సారం వీడి చర్చలకు రావాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్, నాయకులు మేకల ఈశ్వర్, ఆఫీస్ బేరర్స్ శనిగరపు కుమారస్వామి, ఆవుల నాగరాజు, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఎస్.కె. సర్వర్, ఇమాముద్దీన్, తేనేటి నారాయణ, శ్రీనివాస్ యాదవ్లు పాల్గొన్నారు.




# బాలికపై దాడి ఘటనలో నిందితుడ్ని కఠినంగా శిక్షించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15:**



ఖమ్మం రాపర్తి నగర్‌లో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి యత్నించి, నాలుగో అంతస్తు నుంచి కిందకు నెట్టేసిన నిందితుడు గౌస్‌ను ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షి      ంచాలని గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (జీఎల్‌బీకేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.డి. నాసర్ పాషా డిమాండ్ చేశారు. ఆయన సోమవారం మణుగూరు జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధిత చిన్నారికి ఉచిత మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఆమె కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమాజంలో బాలికల భద్రతకు ముప్పుగా మారిన ఇలాంటి కామాంధులకు చట్టప్రకారం గరిష్ఠ శిక్ష పడేలా పోలీసులు, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మణుగూరులో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు కె. రమాదేవి, నూనె రమణ, సమత, రవి, రమేష్, పద్మ, సీత, నాగమణి, రాజేశ్వరి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫామ్ వితరణ

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15:**
లయన్స్ క్లబ్ మణుగూరు, రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో సోమవారం కూనవరం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దాతలు వి.బి.కె. రెడ్డిలక్ష్మి      ్మ దంపతులు, చింతపల్లి రాంబాబుల సహకారంతో స్పోర్ట్స్ యూనిఫామ్, ఐడి కార్డ్స్, షూస్ ఉచితంగా పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, హెచ్‌ఎం లయన్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కూనవరం పంచాయతీ సర్పంచ్ ఎనిక శ్వేత ముఖ్య అతిథిగా హాజరై, నూతన విద్యా సంవత్సరం మొదటి రోజే ఈ వితరణ అందించడం ఆదర్శనీయమని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి, పేద విద్యార్థుల చదువును ప్రోత్సహించి ప్రైవేట్ స్కూళ్లతో పోటీపడేలా చేయడానికే ఈ సామాజిక సేవ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ ఛైర్పర్సన్ ముత్తంశెట్టి నాగేశ్వరరావు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కల్యాణ్



పంగులూరి, సెక్రటరీ లక్ష్మీ      ్మ విసిరెడ్డి, జి. ఎల్టీ కోఆర్డినేటర్ గాజుల రమేష్ కుమార్, పాస్ట్ ప్రెసిడెంట్ గాజుల పూర్ణ చందర్ రావు, లయన్స్ క్లబ్ మణుగూరు మగువ ప్రెసిడెంట్ వి. నాగ దేవి, సెక్రటరీ లక్ష్మీ      ్మ, బండారు వాణీ. లయన్స్ దొబ్బల వెంకటప్పయ్య, కత్తి రాము సారయ్య, రుక్మిణి, సరిత, రఘు మోహన్, రేగా జయలక్ష్మి, అనిత మడ్డకం రమేష్, జ్యోతి నాగమణి, రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# మిడిదొడ్ల నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15:**
ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించిన జీఎల్‌బీకేఎస్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర నాయకుడు మిడిదొడ్ల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పరామర్శించారు. మణుగూరు మండలం కూనవరం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం నాగేశ్వరరావు చేసిన సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిరినాకి నవీన్, టౌన్ ప్రెసిడెంట్ శివ సైదులు,



కూనవరం సర్పంచ్ ఎన్నిక శ్వేత, ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు నాజర్ భాష, ఎం.డి. గౌస్ పాషా, సింగరేణి కార్మికులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- టీయూసీఐ నాయకులు మధుసూదన్ రెడ్డి

**పినపాక,ప్రభాతవార్త,జూన్ 15:** గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెం.6 లేదా జీవో నెం.60 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని, పీఎఫ్,ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా అధ్యక్షుడు ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి,ఎంపీడీవో సంకీర్త్,ఎంపీవో శ్రీనివాస రావు లకు వినతిపత్రాలు అందజేశారు.అనంతరం అయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు.ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# సంక్షేమం,అభివృద్ధి ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం

- సంక్షేమ పథకాలలో చేతివాటాన్ని సహించెను
- చింతల బయ్యారంలో పుష్కర ఘాట్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



పినపాక ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా మండలంలో సోమవారం పర్యటించిన ఆయన సీతంపేట గ్రామంలో 16 లక్షల రూపాయల సీసీ రోడ్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇ బయ్యారం ఎక్స్ రోడ్ లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి      ్మ,సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమనికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి      ్మ షాదీ ముబారక్ చెక్కులు,23 మంది లబ్ధిదారులకు 10 లక్షలు రూపాయల విలువ చేసే సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలని అభివృద్ధి సంక్షేమ పథకాల పంపిణి లో పార్టీ జెండాలు చూడనని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు పారదర్శకంగా అందేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు.స్థానిక సర్పంచులు తమ పంచాయతీలో నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేసే సంక్షేమ ఫలాలను అందేలా కృషిచేసి ప్రజలకు సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటిస్తూ ఎటువంటి పక్షపాతం లేకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని పార్టీ నాయకులకు, సర్పంచ్లకు, అధికారులను ఆదేశించారు.గ్రామ స్థాయిలో అర్హులైన వారిని కాదని ఎంపిక చేసినా,వారి వద్ద ఎలాంటి మామూళ్ల వసూల్లకు పాల్పడినట్టు తేలిన సొంత పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు అని కూడా చూడనని హెచ్చరించారు. లబ్దిదారులకు అన్యాయం జరిగితే నేరుగా తనను కలిసి, దరఖాస్తు ఇవ్వాలని సూచించారు.రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా మండల పరిధిలో గల చింతలబయ్యారం గ్రామంలో కాకతీయులు నిర్మించిన ప్రముఖ శైవ క్షేత్రంలో శ్రీ ఉమా నీలకంఠేశ్వరుని పుష్కర ఘాట్ ఏర్పాటు కు అనుమతులు ఇప్పటికే వచ్చాయని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు రానున్నట్లు ఆయన తెలిపారు. ఎవరు ఎన్ని పొత్తులు పెట్టుకున్న ఎన్ని జిమ్మిక్కులు చేసినా పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అడ్డ అని ఆయన అన్నారు. మరలా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇక్కడ గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు.పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను చరవాణిలో ఆదేశించారు.పింఛన్, ఇందిరమ్మ ఇళ్ళు,రేషన్ కార్డులు ఇప్పించాలని వినతి పత్రాలు పలువురు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ పోటు సంకీర్త్, ఎంపీవో శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, పార్టీ మండల అధ్యక్షుడు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గొడిశాల రామనాథం, పినపాక తో గూడెం భూపాలపట్నం పాండురంగాపురం జానంపేట టీ కొత్తగూడెం పలు గ్రామపంచాయతీల సర్పంచులు,పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,పేరం వెంకటేశ్వర్లు,కంది విజయ్ భరత్,ఉప సర్పంచ్ లు ,దాట్ల రాజేష్,అచ్చా నవీన్ కంది విజయ్ భరత్, సాయికుమార్,తోలెం అర్జున్,లాలయ్య, సాంబ,ఆరె నవీన్,వీరాస్వామి, పొనగంటి సాంబాశివరావు, తిరుమల రావు, హేమంత్ రెడ్డి, గుట్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్‌పై ఎమ్మెల్యే... ప్రజల మధ్యే ప్రయాణం

## - హంగు ఆర్భాటాలకు దూరంగా మెయిన్ రోడ్డుపై కోరం కనకయ్య సవారీ



**ఇల్లందు, జూన్ 15, ప్రభాతవార్త:** సాధారణంగా ఎమ్మెల్యే అంటే హంగు, ఆర్భాటం, భద్రతా సిబ్బంది, వాహనాల కాన్వాయ్ గుర్తుకు వస్తాయి. అయితే ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాత్రం అలాంటి వాటికి భిన్నంగా వ్యవహరిస్తూ మరోసారి తన సింప్లిసిటీని చాటుకున్నారు. సోమవారం ఇల్లందు పట్టణంలోని ప్రధాన రహదారిపై సైకిల్‌పై సవారీ చేస్తూ ప్రజలను ఆకర్షించారు. సైకిల్‌పై ప్రయాణిస్తూ మార్గమధ్యంలో పలువురు వ్యాపారులు, యువకులు, వృద్ధులతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం, రహదారుల పరిస్థితి, తాగునీటి సరఫరా తదితర అంశాలపై స్థానికుల అభిప్రాయాలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఎమ్మెల్యేను సైకిల్‌పై చూసిన ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కొందరు ఆయనతో కలిసి ఫోటోలు దిగగా, మరికొందరు తమ సమస్యలను నేరుగా వివరించారు. ప్రజాప్రతినిధి సామాన్యుడిలా తమ మధ్యకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతోనే తాను అప్పుడప్పుడు సాధారణ వ్యక్తిలా ప్రజల మధ్య తిరుగుతుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నట్లు స్థానికులు తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యత అని ఆయన అన్నారు. సైకిల్‌పై ఎమ్మెల్యే పర్యటన పట్టణంలో చర్చనీయాంశంగా మారగా, ఆయన నిరాడంబర జీవనశైలిని ప్రజలు ప్రశంసించారు.

# బస్తీ దవాఖానాల నిర్వహణ అస్తవ్యస్తం: బీఆర్ఎస్

**ఇల్లందు అర్బన్, జూన్ 15, ప్రభాతవార్త:**





పట్టణంలోని బస్తీ దవాఖానాల నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురై ప్రజారోగ్యం ప్రమాదంలో పడిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు ఇల్లందులోని 3వ, 12వ వార్డుల బస్తీ దవాఖానాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ నాయకుడు సిలివేరి సత్యనారాయణ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలు ప్రస్తుతం కనీస సౌకర్యాలు లేకుండా ఉన్నాయని విమర్శించారు. ఇంజక్షన్లు, సిరంజీలు, మంచినీటి సౌకర్యం కూడా అందుబాటులో లేవని, పరిసర ప్రాంతాలు పారిశుద్ధ్య సమస్యలతో నిండిపోయాయని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే బస్తీ దవాఖానాల్లో వైద్య సదుపాయాలు, మౌలిక వసతులు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా, యువజన, పట్టణ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిప్టు బలోపేతానికి కృషి చేసిన మిడిదొడ్ల నాగేశ్వరరావు




**ఇల్లందు అర్బన్, జూన్ 15, ప్రభాతవార్త:** ఇటీవల మరణించిన ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు మిడిదొడ్ల నాగేశ్వరరావు సంతాప సభ సోమవారం ఇల్లెందులోని ఐఎఫ్టియు కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా సహాయక కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నాయకులు నాగేశ్వరరావుకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి, జిల్లా ఉపాధ్యక్షుడు తోడేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, 1998 నుంచి కార్మిక ఉద్యమంలో చురుకుగా పనిచేసిన మిడిదొడ్ల నాగేశ్వరరావు కార్మిక సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించి, మణుగూరు ప్రాంతంలో ఐఎఫ్టియు బలోపేతానికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు, నిర్బంధాలు ఎదురైనా చివరి వరకు కార్మికుల పక్షాన నిలబడి పోరాడిన ఆదర్శ కార్మిక నాయకుడిగా ఆయనను కొనియాడారు. ఆయన మృతి ఐఎఫ్టియుకు తీరని లోటని, ఆయన ఆశయాల సాధన కోసం పోరాడటమే నిజమైన నివాళి అని అన్నారు. సభ ప్రారంభంలో మిడిదొడ్ల నాగేశ్వరరావును స్మరించుకుంటూ ప్రతినిధులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి డి. మోహన్ రావు, జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్, ఏరియా కమిటీ నాయకులు ధనంజయ్య, మహేందర్, అజ్మీర రవికుమార్, కాంపాటి కిరణ్ కుమార్, నరేష్, గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు.

# దండు సారయ్య జన్మదిన వేడుకల మధ్య ఘనంగా ముగిసిన రెండు రాష్ట్రాల స్థాయి డాన్స్ పోటీలు



**ఇల్లందు అర్బన్, జూన్ 14, ప్రభాతవార్త:** 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య జన్మదిన వేడుకల మధ్య వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో, విబిసిసి సహకారంతో సీతఆర్ క్లబ్‌లో నిర్వహించిన తెలంగాణ-ఆంధ్ర రెండు రాష్ట్రాల స్థాయి డాన్స్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా దండు సారయ్యను భారీ కేక్ కట్ చేయించి గజమాలతో సత్కరించారు. వందలాది మంది కళాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో విజేతలకు దండు సారయ్య చేతుల మీదుగా నగదు బహుమతులు, షీల్డులు, సర్టిఫికెట్లు అందజేశారు. సీనియర్స్ గ్రూప్ విభాగంలో నాచురల్ నవీన్ టీమ్ (వరంగల్), ఎంజే అశోక్ టీమ్ (మణుగూరు) ప్రథమ బహుమతి, కళ్యాణ్ టీమ్ (భూపాలపల్లి) ద్వితీయ బహుమతి, గణేష్ టీమ్ (భూపాలపల్లి) తృతీయ బహుమతి సాధించగా, జూనియర్స్ గ్రూప్ విభాగంలో వనపర్తి టీమ్ ప్రథమ, ఎంజే అశోక్ టీమ్ (మణుగూరు) ద్వితీయ, ప్రసంగి టీమ్ (జమ్మికుంట), బిట్ బిట్ ప్రశాంత్ టీమ్ (గోదావరిఖని) తృతీయ బహుమతులు పొందాయి. సీనియర్ సోలో విభాగంలో అభి (విశాఖపట్నం) ప్రథమ, పరమేష్ కుమార్ (హైదరాబాద్) ద్వితీయ, లాస్య (జమ్మికుంట) తృతీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా దండు సారయ్య మాట్లాడుతూ యువ కళాకారులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కళలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఆకుల లక్ష్మి, శ్రీ. పబ్బోలు స్వాతి కిరణ్, పింగళి అనన్య నరేష్, ఒంగూరి శ్రీనివాస్, దాసరి గోపాలకృష్ణ, రవి నాయక్, కదారి నటరాజ్ పాల్గొనగా, సర్వేశ్ మాస్టర్, రమేష్ మాస్టర్, ప్రభురాజు మాస్టర్, నవ్య మోనిక మాస్టర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. వెంకట్ డాన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు కదారి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాయి మాస్టర్, శ్రీకాంత్ మాస్టర్, శేఖర్ మాస్టర్, రాజేష్ మాస్టర్, సాయి కిరణ్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.






**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# పుట్టెడు దుఃఖంతో.. ఖరీఫ్ సాగుకు సన్నద్ధం

## - భూములను సిద్ధం చేస్తున్న రైతాంగం

## - ట్రాక్టర్లతో దుక్కులు ముమ్మరం

## - పత్తి సాగుపైనే ప్రధాన దృష్టి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 15:**





తొలకరి తరుణం సమీపించడంతో మండల రైతాంగం ఖరీఫ్ సాగుకు సన్నద్ధమైంది. గత ఏడాది రైతులు సాగు చేసిన పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలు నిరాశను మిగిల్చాయి. పెట్టుబడులు ఎక్కువై, దిగుబడులు తగ్గి, మార్కెట్లో మంచి ధర లభించక రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. దీంతోపాటు అతివృష్టి, ప్రకృతి సహకరించక పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పత్తి, మిర్చితోపాటు వరి, మొక్కజొన్న వంటి పంటలు కూడా రైతాంగానికి మేలు చేయలేదు. చివరకు పుడమి తల్లినే నమ్ముకున్న రైతన్నలు తొలకరి సీజన్ ప్రారంభం కావడంతో పుట్టెడు దుఃఖంతో సాగు బాటపడుతున్నారు. చేతిలో చిల్లిగవ్వలేక పెట్టుబడుల కోసం తంటాలు పడుతున్నారు. మండలంలో గత 30 ఏళ్లకు పైగా ప్రధాన పంటగా రైతులు పత్తిని సాగు చేస్తున్నారు. ఆర్థికంగా ఒడిదుడుకులు ఎదురైనా కానీ పత్తి సాగును మాత్రం రైతాంగం వదలడంలేదు. గత ఏడాది అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో పత్తి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపింది. ఎకరానికి 2 నుంచి 3 క్వింటాళ్లు మాత్రమే పత్తి దిగుబడి వచ్చింది. మార్కెట్లో మంచి ధర కూడా లభించకపోవడంతో పెట్టుబడులు కూడా రాక నష్టపోయారు. అయినా ఈ ఏడాది కూడా అధిక విస్తీర్ణంలో దాదాపు 30వేల ఎకరాల విస్తీర్ణంలో పత్తి సాగు చేసేందుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. ఇందు కోసం భూములను సాగుకు సిద్ధం చేస్తున్నారు. జూలూరుపాడు, వెంగన్నపాలెం, పాపకొల్లు పలు ప్రాంతాల్లో ఇప్పటికే పొడి దుక్కుల్లోనే రైతులు పత్తి విత్తనాలు వేశారు. ట్రాక్టర్లతో రాత్రింబవళ్ళు దుక్కులు దున్నుతున్నారు. మిరప సాగుకు సైతం రైతులు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. గత ఏడాది మిరప సాగు రైతులను కష్టాల పాల్జేసింది. సాగు తొలి దశలోనే వైరస్ వ్యాప్తి కారణంగా పంటలను తొలగించాల్సి వచ్చింది. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. వ్యయప్రయాసలకోర్చి పంటను చివరి వరకు కాపాడుకున్నా దిగుబడులు గణనీయంగా తగ్గాయి. మరోవైపు ఎరువులు, పురుగు మందుల వాడకం పెరిగి, పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. తీరా పంట చేతికొచ్చిన తరుణంలో కాయలు కోసేందుకు కూలీల కొరత రైతులను మరింత ఇబ్బంది పెట్టింది. దీని కారణంగా కోత కూలీ ఖర్చు రెట్టింపు అయింది. మార్కెట్లో మిరపకు మంచి ధర లభించినా, దిగుబడులు తగ్గటం, పెట్టుబడులు పెరిగిన కారణంగా రైతుల ఆరుగాలం శ్రమ వృధా అయ్యింది. వీటితో పాటు గత ఏడాది మండలంలో మొక్కజొన్న పంటను అధిక విస్తీర్ణంలో రైతాంగం సాగు చేసింది. మార్కెట్లో డిమాండ్ లేకపోవడంతో ఆశించిన ధర లభించక రైతులు నష్టపోయారు. వరి, కూరగాయలు, ఆకుకూరలు వంటి పంటలు సైతం అధిక వర్షాల ప్రభావంతో రైతుకు నిరాశను మిగిల్చాయి. అయినా తొలకరి తరుణం సమీపించడంతో కష్టనష్టాలను పక్కన పెట్టి, భూమి తల్లిని నమ్ముకున్న రైతులు తిరిగి పంటలను సాగు చేసేందుకు ఖరీఫ్ పనులను ముమ్మరం చేశారు.



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

## విద్యారంగ అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, జూన్ 15 ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. పాఠశాలలు



పునఃప్రారంభమైన తొలి రోజు సోమవారంపలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణవిద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా రెడ్డిగూడెం, తిరుమలకుంట కాలనీ, తోగ్గూడెం, మద్దులమడ, నారాయణపురం గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో రూ.37.50 లక్షల వ్యయంతో నిర్మించిన కాంపౌండ్ వాల్‌లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా మద్దులమడ జీపీఎస్ పాఠశాలలో చేపట్టిన మరమ్మతు పనులను ప్రారంభించారు. దిబ్బగూడెం ప్రభుత్వ



పాఠశాలలో రూ.4 లక్షల వ్యయంతో నిర్మించిన ఆధునిక మరుగుదొడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. కొత్త విద్యా సంవత్సరాన్ని ఉత్సాహంగా ప్రారంభించేందుకు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, విద్యార్థులతో కలిసి కూర్చుని అల్పాహారం చేశారు. చిన్నారులతో మమేకమై వారి చదువులు, ఆశయాలు, పాఠశాలల్లో ఉన్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు కూడా ఎమ్మెల్యేతో తమ అనుభవాలనుపంచుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే విద్యా ప్రమాణాల పెంపు, హాజరు శాతం, బోధన నాణ్యత, విద్యార్థుల ఫలితాల మెరుగుదల వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అత్యాధునిక వసతులు కల్పించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో విద్యా రంగంలో విప్లవాత్మక



మార్పులు తీసుకొస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ విద్య, పోషకాహార కార్యక్రమాలు, నాణ్యమైన బోధన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి పోటీల్లో రాణించేలా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, తుమ్మా రాంబాబు, కోలా లక్ష్మీనారాయణ, మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్, నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరే మూలస్తంభం

**అశ్వారావుపేట అర్బన్, జూన్ 15 ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరే మూలస్తంభమని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కీలక పాత్ర పోషించాలని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక శ్రీ సత్యసాయి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ ప్రజలకు పారదర్శక పాలన అందిస్తోందని తెలిపారు. గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండినప్రతి యువకుడు, యువతిని గుర్తించి ఓటరుగా నమోదు



చేయించడం బీఎల్ఏల ముఖ్య బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అర్హులైన కొత్త ఓటర్ల వివరాలను సేకరించాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన యువత, ఇటీవల 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువకులు ఓటరు జాబితాలో చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తును పరిశీలించి సరైన విధంగా నమోదు చేయాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులను గుర్తించి ఓటరు జాబితాలో ఉన్న లోపాలను సవరించేందుకు బీఎల్ఏలు కృషి చేయాలని సూచించారు. బీఎల్ఏలు కేవలం ఓటరు నమోదు ప్రక్రియకే పరిమితం కాకుండా ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలను గుర్తించి పార్టీ నాయకత్వానికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకవల్లి వీరభద్రం, చిన్నంశెట్టి సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

**కూసుమంచి, జూన్ 15 (ప్రభాతవార్త) :**

ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాలతో రైతాంగం తీవ్ర నష్టాలు చూస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాలు అరికట్టి రైతన్న ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి బిక్కసాని గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తోటకూరి రాజశేఖర్ తహసీల్దార్ డీ సైదులును కోరారు. సోమవారం సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సైదులు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే అనుచిత నిర్ణయాల వల్ల రైతుల తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, నకిలీ విత్తనాలను అరికట్టలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. రైతులకు అందుబాటులో కాంప్లెక్స్ ఎరువులను ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెంచిన ఎరువుల రేటును వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని మండలంలోని వివిధ చెరువులను, కాలువలను మరమ్మతులు చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్, మే నెలలో రైతాంగం నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్కజొన్న, వరి, ధాన్యం డబ్బులు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని, పెండింగ్ లో



ఉన్న రైతు భరోసా డబ్బులను రైతు ఖాతాలో జమ చేయాలని, రైతులకు సరిపడా నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేగొమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు పందిరి వీరారెడ్డి, తెల్లమేకల మాధవరావు, పాసిని వీరభద్రం, పి. ప్రసాద్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి చక్రి, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ బడులను వినియోగించుకోవాలి

**అశ్వారావుపేట టౌన్, జూన్ 15 ప్రభాతవార్త:**



ప్రభుత్వ బడులను విద్యార్థులు వినియోగించుకోవాలని స్థానిక హైస్కూల్ హెచ్ఎం హరిత పేర్కొన్నారు. పాఠశాల పున:ప్రారంభం సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో హెచ్ఎం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలను కల్పిస్తుందని వీటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, అశ్వారావుపేట హైస్కూల్ తెలంగాణా పబ్లిక్ స్కూల్ గా ఉన్నతీకరించబడుతున్నదని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో పాటు దూరప్రాంత విద్యార్థుల కోసం రవాణా సౌకర్యం, మధ్యాహ్న భోజనంతో పాటు, బ్రేక్ ఫాస్ట్, సాయింత్రం అల్పాహారం వంటి సౌకర్యాలను కూడా కల్పిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు అందించారు. 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను తల్లిదండ్రుల సమక్షంలో సత్కరించారు. ఈ సందర్భంగా 6వ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులతో మొక్కలు నాటించి వాటి సంరక్షణా బాధ్యతను వారికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సోయం మేనల్లుడిని పరామర్శించిన పైడి

**దమ్మపేట, జూన్ 15 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రెడ్యాలపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి సోయం ప్రసాద్ మేనల్లుడు కోర్స అభిలాష్‌ను మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు సోమవారం పరామర్శించారు. అభిలాష్కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా హైదరాబాద్ వెల్‌నెస్ హాస్పిటల్‌లో తుమ్మల యుగంధర్ చొరవ, సహకారంతో అవసరమైన వైద్య సేవలు అందాయి. ఈక్రమంలో స్వగ హానికి చేరుకున్న అభిలాష్‌ను పైడి పరామర్శించి ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ˇ నాయకులు పాల్గొన్నారు.

## తొలిరోజే పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ.

**.కూసుమంచి, జూన్ 15 (ప్రభాతవార్త)**

: విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజునే కూసుమంచి ఉన్నతపాఠశాలలో సోమవారం మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవే విద్యార్థు ల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఉచిత పుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజన సౌకర్యాలను కల్పిస్తుందని రానున్న రోజుల్లో ఉదయం అల్పాహారం అందించడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిఆర్పీలు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు నైపుణ్య శిక్షణ అవసరం

**ˇకూసుమంచి, జూన్ 15 (ప్రభాతవార్త) :**

మత్స్య రైతులకు జరుగుతున్నబయోఫ్లాక్ విధానంలో చేపల సాగు అను అంశంపై మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమము మొదటి రోజు సోమవారం విజయవంతంగా ప్రారంభమైనట్లు పాలేరు పరిశోధనా స్థానం అధిపతి డాక్టర్ ఎం శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఖమ్మం, సూర్యాపేట, నాగర్ కర్నూల్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుండి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు హాజరైనట్లు ఆయన తెలిపారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు ఆధునిక టెక్నాలజీ వాడి చేపలు పెంపకంలో లాభాలు ఎలా సాధించాలో వివరించారు. ఈ కార్యక్రమం ఇంకా రెండు రోజులు కొనసాగుతుందని, ఆఖరు రోజు రైతులకు శిక్షణ పొందినట్లు గుర్తింపు పత్రాలు అందజేస్తామని ఆయన తెలిపారు.

# కాగితాలకే పరిమితమైన ఆదేశాలునీటి సమస్యకు పరిష్కారం లేదా?

## ప్రారంభం రోజే విద్యార్థుల నీటి కష్టాలు

*కారేపల్లి: జూన్ 15 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రత్యేకంగా పాఠశాలల్లో నీటి వసతి మరుగుదొడ్ల శుభ్రత ఇతర సదుపాయాలపై గ్రామపంచాయతీ చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు నేడు కాగితాలకే పరిమితమైనట్లుగా తెలుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమైన రోజునే సింగరేణి మండలం విశ్వనాథపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నీటి సమస్యను ఎదుర్కొన్నారు . అదేవిధంగా మరుగుదొడ్ల పరిస్థితి మరి అధ్వాన్నంగా మారింది.. ఇకపోతే ప్రధాన సమస్య ప్రభుత్వ పాఠశాలలు పనిచేసే సమయాల్లో ఉపాధ్యాయుల చేతిలో మొబైల్ ఫోన్ ఉండటం విద్యా బోధనకు అవరోధంగా మారింది. వాస్తవానికి పాఠశాల ప్రారంభ సమయంలో ఉపాధ్యాయులు తమ మొబైల్ ఫోన్లను ప్రధానోపాధ్యాయులకు అప్పగించి పాఠశాల ముగిసిన తర్వాత తీసుకోవాలని నిబంధన ఉన్న ఎవరు పాటించకపోవడం ప్రధాన సమస్యగా మారింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయివిశ్వనాథపల్లి ప్రాథమిక పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో 28 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో, ప్రస్తుత విద్యా సంవత్సరం తొలి రోజున కేవలం 23 మంది మాత్రమే హాజరైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల కారణంగానే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.పాఠశాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా అందుబాటులో ఉన్నప్పటికీ, పైప్‌లైన్ కనెక్షన్ సమస్యల కారణంగా నీళ్ల ట్యాంకులో నీరు చేరడం లేదని సమాచారం. దీంతో విద్యార్థులకు తాగునీరు అందని పరిస్థితి నెలకొంది. మరుగుదొడ్లలో నీటి సదుపాయం లేకపోవడంతో అవి అపరిశుభ్రంగా మారి, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అంతేకాకుండా, మధ్యాహ్న భోజనాన్ని సిద్ధం చేసేందుకు కూడా వంట సిబ్బంది బయటి నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలను ముందుగానే అందజేసుప్పటికీ, స్థానిక స్థాయిలో కొందరు అధికారుల నిరక్ష ్యం కారణంగా మౌలిక సదుపాయాల సమస్యలు కొనసాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.జిల్లా కలెక్టర్, మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో),మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) తక్షణమే స్పందించి పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యలు వెంటాడుతున్న పాఠశాలలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించకపోతే ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత తగ్గిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా, కొందరు ఉపాధ్యాయులు పాఠశాల సమయాల్లో మొబైల్ ఫోన్ల వినియోగానికి ఎక్కువ సమయం కేటాయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.విద్యాబోధనకు ఎలాంటి అంతరాయం కలగకుండా పాఠశాలకు వచ్చిన తర్వాత ఉపాధ్యాయులు తమ మొబైల్ ఫోన్లను కార్యాలయ గదిలో ఉంచే విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.





## పనితి సైదులు ఆధ్వర్యంలో పండుగగా కోలాహలం

**గాడిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు...**

**అశేషంగా హాజరైన మహిళలు**

**కార్యకర్తలు మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు**

**కేక్ కట్ చేసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**మహిళలకు చీరలు పంపిణీ**

**పనితి సైదులను అభినందించిన వైరా ఎమ్మెల్యే...**

*వైరా టౌన్ జూన్ 15 (ప్రభాతవార్త)*

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు కౌన్సిలర్ పనితీ సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఏడో వార్డులోని మల్లు బట్టి నివాసంలో ఈ జన్మదినం వేడుకలను నిర్వహించారు. వందలాదిమంది మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ వేడుకల్లో పాల్గొన్నారు. తొలుత మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి మల్లుబట్టి జన్మదిన వేడుక సందర్భంగా యువకులు రక్తదానం చేశారు. అనంతరం బర్త్ కేక్ ను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ తో పాటు ఏడో వార్డు కౌన్సిలర్ పనితీ సైదులు ఉషా దంపతులు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం డిప్యూటీ సీఎం



మల్లు భట్టి విక్రమార్క ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలకు రూపకర్తగా వ్యవహరించి. ప్రజా నాయకుడిగా జన హృదయాల్లో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమం దిశగా ప్రజా పాలన నిర్వహిస్తూ ప్రజా గుండెల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు.మల్లు బట్టి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడు మంచి ఆయుషు అనుగ్రహించాలని. ప్రజాసేవలో ఎన్నో దారిద్రానికి దిగునున్న కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షి ంచారు. మల్లు బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఇంత గొప్పగా సామాజిక సేవా కార్యక్రమం తో నిర్వహించిన ఏడో వార్డు కౌన్సిలర్ పనితీ సైదులు ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పోటు మధు, చెరుకూరి శ్రీను, పైడిపల్లి శ్రీను,దార వెంకన్న,పణితి వెంకటేశ్వర్లు, అల్లు బుజ్జిబాబు, దారా బాబు, అక్బర్, ఖమ్మం మీరా షేక్, మస్తాన్, మీరా, పణితి గిరి, పణితి నాగార్జున్, పణితి అబ్బాస్, దారా సుధాకర్, కాంద్ర శ్రీను, కంద్రా రామయ్య, పణితి బ్లెస్సన్, అల్లు రమేష్, దార అభిషేక్, కంద్రా ఆనంద్, కంద్రా రాజేష్,( పండు)సాయి అనిల్ దార చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ముున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

**ఉచితంగా మందులు పంపిణీ**

*వైరా టౌన్ జూన్ 15 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించు కొని. వైరామున్సిపాలిటీలో ఎస్బిఐ రాంకీ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచిత జనరల్ వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్యశిబిరాన్ని శాసనసభ్యులు రాందాస్ నాయక్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేమాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన పురస్కరించుకొని మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం మంచి సేవాకార్యక్రమం ప్రజలందరూ ఉపయోగించుకోవాలి అని పేర్కొన్నారు. ఈ క్యాంపు నందు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాప చంద్రకళ మురళి కృష్ణ మాట్లాడుతూ, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే డిప్యూటీ సీఎం పుట్టినరోజున భట్టి విక్రమార్క సేవలు రాష్ట్ర ప్రజలకు మరింత కాలం అందాలని ఆయన ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లోకేష్ యాదవ్, కిసాన్ కేత్ రాష్ట్ర నాయకులు దాసరి డేనియల్, వైరా పట్టణ నూతన అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, ఉంద్రు శ్యాంబాబు, పణితి శ్రీనివాసరావు, పమ్మి అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






## ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు.

*ఏన్కూరు, జూన్ 15, ప్రభాతవార్త :*

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి..ఆర్థిక ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు మండల కేం ద్రమైన ఏనుకూరులోని ప్రధాన సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మం డల అధ్యక్షులు స్వర్ణ నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి పంచి పెట్టారు.ఈ సందర్భంగా స్వ ర్ణ నరేందర్..భట్టి విక్రమార్కకు ఫోన్ లో శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్వర్ణ నరేంద్రర్ మాట్లాడుతూ..తెలం గాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం పదవి హోదాలో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఎన్నో సేవలు అందిస్తున్నారన్నారు.స మాజ మార్పు కోసం నడిచే ధైర్యవంతుడు బట్టి విక్రమార్క అని ఆయన అన్నారు. ప్రజల నాయకుడు..భట్టి విక్ర మార్క ఎల్లప్పుడూ ప్రజలతోపాటు..ప్రజల



మధ్యే ఉంటూ..వారి సమస్యలకు పరిష్కారం మార్గం చూపించే నిజమై న జననేత భట్టి విక్రమార్క అని ఆయన అన్నారు.పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో చూచిన ప్రజల కష్టాలు..అధికార ములోకి వచ్చాక చేస్తున్న పరిష్కారాలు ఆయనను విశ్వసనీయ నాయకుడిగా నిలబెట్టేయన్నారు .పాదయాత్రలో మాటిచ్చిన ఇందిరమ్మ ఇల్లు..500 రూపాయలకు వంటగ్యాస్..10 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు..రెండు లక్షల రూపాయల రైతు మాఫీ..ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలు..మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము ఎలా ఎన్నో హామీలు నేడు ఆచరణ రూపం దాల్చాయని ఆయన అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి.. పేద ప్రజల ఆశాజ్యోతి భట్టి విక్రమార్క నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పదములో దూసుకుపోతుందని ఆయన అన్నారు.మల్లు భట్టి విక్రమార్క ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాన ని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్,జిల్లా నాయకులు కొప్పుల ప్రభావతి రెడ్డి,సామేలు,రేపల్లెవా డ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వర రావు,ఓబీసీ మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలు నా యక్,మేడా ధర్మారావు,చందమామ నరసింహారావు,పూర్ణ కంటి మైసవరావు,మాలోతు నరసింహారావు,నిమ్మల న రేందర్,వరశంకర ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లి లో మంచినీటి బోర్లను ప్రారంభించిన సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు

*కామేపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో గ్రేస్ సొసైటీ ఖమ్మం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన నాలుగు మంచినీటి బోర్లను సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారం భిం చారు.గ్రామస్తులందరికీ తాగునీరు అందించే లక్ష ్యంతో నూతనంగా నిర్మించిన మంచినీటి బోర్లను మహిళలు, గ్రామస్తుల సమక్షంలో వారు ప్రారంభించా రు.మంచినీటి బోర్లను మంజూరు చేసి ని ర్మించినందుకు గ్రేస్ సొసైటీ ఖమ్మం వారి కి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యు లు జనపతి వీరన్న, దుగ్గి అనంత రాములు,వరస సీతారా ములు,సామ మోహన్ రెడ్డి,కాట్రాల రాంబాబు,మొర్రి మేకల నాగయ్య,ఇమ్మడి వెం కన్న, కడారి సైదులు,పోలేబోయిన శ్రీను, రుద్ర పూర్ణ చందర్ రావు,జక్కుల రాం బాబు,కాట్రాల కోటయ్య నల్లగంటి శ్రీను, రాసాల ఉపేందర్,రసాల వెంకటేశ్వర్లు, గుడ్ల సైదులు,పులసం కన్నయ్య పాల్గొన్నారు.



## విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట..

**- విద్య రేపటి ఆస్తి.. బడిబాటలో ఎమ్మెల్యే...**

**సత్తుపల్లి జూన్ 15 ప్రభాతవార్త:**



ఇందిరమ్మ పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్య వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలోని జడ్పీ హైస్కూల్లో ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ పాల్గొన్నారు. పాఠశాల లు ప్రారంభమైన తొలి రోజున ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ లను, పాఠ్యపుస్తకా లను, ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద దంపతుల చేతుల మీదగా విద్యార్థిని విద్యార్థులకు అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి విద్య, వైద్య, వ్యవసాయానికి, మొదట ప్రాధాన్యతనిస్తున్న ఏకైక ప్రభుత్వం అని వారన్నారు. తాము నియోజకవర్గంలో గెలిచిన దగ్గరనుంచి ప్రభుత్వ పాఠశాలలో, కాలేజీలు,



హాస్టల్ ను, పరిశీలిస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయమే కాకుండా ఆశా ఫౌండేషన్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు, బాలికలకు సైకిళ్లను తదితర ఎన్నో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతు లు గుర్తు చేశారు. ప్రభుత్వం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు, మధ్యాహ్న భోజన పథకం, ఇలా ఎన్నో రకాలుగా ప్రభుత్వం సహాయం చేస్తున్నందుకు మీరంతా మంచిగా చదివి పాఠశాలల పేరు నిలబెట్టి మీ తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకో రావాలని వారు కోరారు. పూర్వం పాఠశాలలకు వెళ్లి చదువుకోవాలంటే 20, 25, కిలోమీటర్లు దూరం వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు ప్రభుత్వము ప్రతి గ్రామంలో పాఠశాల తో పాటు మండలంలో పలు గ్రామాల్లో హైస్కూల్ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని మంచిగా చదువుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే దంపతులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, కౌన్సిలర్స్ శరత్ చంద్ర, జగన్నాథం శీను, నసీమ షరీఫ్, స్కూల్ హెడ్ మాస్టర్ రామ్మోహన్, యుపిఎస్ హెడ్ మాస్టర్ శైలజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, విద్యార్థిని విద్యార్థులు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.




## విద్యను వ్యాపారంగా చేసే కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

**పెనుబల్లి, జూన్ 15, ప్రభాతవార్త:** విద్యను వ్యాపారంగా చేసే కార్పొరేట్




పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు అన్నారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చలమాల సూర్యనారాయణ భవన్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా నియోజకవర్గంలోని కొన్ని కార్పొరేట్ పాఠశాలలు ఇష్టాను రీతిలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, విద్యా సంవత్సరం ప్రారంభం కావడానికి అన్న ముందే ఫీజులు చెల్లించాలని తల్లిదండ్రులని ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపారు. నోటు పుస్తకాలను పాఠశాలలోనే అమ్మడం నిషిద్ధం అని తెలిసిన కొన్ని కార్పొరేట్ పాఠశాలలు సత్తుపల్లి నియోజకవర్గంలో యదేచ్చగా విద్యతో వ్యాపారం చేస్తున్నాయని అట్టి కార్పొరేట్ పాఠశాలలపై అధికారులు దృష్టి సారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ సత్తుపల్లి నియోజకవర్గ కమిటీ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, ఎర్రబడి ప్రవీణ్, కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కులు అందించిన ఎమ్మెల్యే....

**సత్తుపల్లి జూన్ 15 ప్రభాతవార్త:**

సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి) చెక్కులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలోలబ్ధిదారులకుఅంద జేశారుఈ సందర్భంగా పెనుబల్లి మండలం భావన్నపాలెం గ్రామానికి చెందిన పాశం అజయ్ కుమార్ కు రూ.1,25,000, తల్లాడ మండలం తల్లాడ గ్రామానికి చెందిన కొత్తగుండ్ల పద్మావతి కి రూ.2,40,000, కల్లూరు మండలం ఖాన్ఖాన్‌పేట గ్రామానికి చెందిన సయ్యద్ హమీదున్ కు రూ.3,00,000 విలువైన ఎల్ఓసి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ నిధులతో హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) లో అవసరమైన వైద్య చికిత్స పొందేందుకు అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారానిరంతరం అండగా నిలుస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని, ప్రజల ఆరోగ్య భద్రతకు తమ ప్రభుత్వంఅత్యంతప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు.ఎల్ఓసిమంజూరు చేయించినందుకు



లబ్ధిదారులు ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, వైఎస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాష, బొంతు సుమలత వేణు, లబ్ధిదారులు కార్యకర్తలు హాజరైనవారిలో ఉన్నారు.

## ఉపముఖ్యమంత్రి బట్టి జన్మదిన వేడుకలు

**- హాజరైన ఎమ్మెల్యే దంపతులు....**

**సత్తుపల్లి జూన్ 15 ప్రభాతవార్త:**

సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్కపుట్టినరోజు సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లా ఆధ్వర్యంలో సోమవారం పుట్టినరోజు వేడుక కార్యక్రమం, కేక్ కటింగ్ చేసి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ఏఎంసిచైర్మన్ దోమ ఆనంద్ బాబు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి



మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి,కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు, పింగళి శామ్యూల్ , మహమ్మద్ కమల పాష, తదితరులతో పాటుసత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**కల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా కల్లూరు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కల్లూరు అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కల్లూరు బస్టాండ్ వద్ద ప్రయాణికులకు చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పసుమర్తి చందర్రావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సిరాజుద్దీన్, మున్సిపల్, మార్కెట్ కమిటీ ప్రజాప్రతినిధులు కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు ఎఎంసి చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గుండ్ల పుల్లారావు, ఉబ్బన రాంబాబు,యాసా నాగమణి శ్రీకాంత్, పార్టీ మరియు ఆలయ కమిటీ ప్రతినిధులు కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, కల్లూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, సంతాన వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ ధారా రంగా, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**కల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఇజ్జ గాని శ్రీలత, కల్లూరు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సయ్యద్ బాజీ కేక్ కట్ చేసి, స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, కల్లూరు టౌన్ అధ్యక్షులు ఎస్.కె ఉస్మాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్జున్ రావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి



చందర్రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు , మున్సిపల్ కౌన్సిలర్లు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ మండలంలో మోగిన బడి గంట..

**విద్యార్థులతో కళకళలాడిన పాఠశాలలు**

**పలు పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ శ్రీనివాస్**

ప్రభాత వార్త, ఖమ్మం రూరల్ :

దాదాపు రెండు నెలల పాటు సాగిన వేసవి సెలవులకు ముగింపు పలుకుతూ ఖమ్మం రూరల్ మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలలు సోమవారం తిరిగి తెరుచుకున్నాయి. కొత్త విద్యా సంవత్సరానికి శ్రీకారం చుడుతూ విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలలకు తరలివచ్చారు. దీంతో గత కొద్ది రోజులుగా నిర్మానుష్యంగా కనిపించిన పాఠశాల ప్రాంగణాలు విద్యార్థుల సందడి, కేరింతలు, ఆటపాటలతో కళకళలాడాయి.

ఉదయం నుంచే విద్యార్థులు కొత్త యూనిఫారాలు ధరించి, కొత్త పుస్తకాల బ్యాగులు వేసుకుని పాఠశాలలకు చేరుకున్నారు. చాలా రోజుల తర్వాత తమ సహచరులను, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఘన స్వాగతం పలికేందుకు ముందుగానే ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పాఠశాల గేట్ల వద్ద రంగురంగుల బెలూన్లు, పూలతో అలంకరణలు చేసి, ముగ్గులతో ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పూలు అందజేసి, చాక్లెట్లు పంపిణీ చేస్తూ ఉపాధ్యాయులు ఆత్మీయంగా స్వాగతం పలికారు. కొత్తగా మొదటి తరగతిలో చేరిన చిన్నారులకు ప్రత్యేక ఆహ్వానం పలికి వారి తల్లిదండ్రుల సమక్షంలో తరగతి గదులకు తీసుకెళ్లారు. చిన్నారులు తొలిరోజు కొంత సంకోచం వ్యక్తం చేసినప్పటికీ ఉపాధ్యాయులు వారితో మమేకమై పాఠశాల వాతావరణానికి అలవాటు పడేలా చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు





పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాల పంపిణీకి అధికారులు చర్యలు చేపట్టారు. విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సామగ్రి సకాలంలో అందించేందుకు విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. పాఠశాలల ప్రారంభానికి ముందే తరగతి గదుల మరమ్మతులు, పరిశుభ్రత పనులు, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్వహణ, విద్యుత్ సదుపాయాల కల్పన వంటి ఏర్పాట్లను పూర్తి చేశారు. ఖమ్మం రూరల్ మండల పరిధిలోని ఏదులాపురం పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి మూడ్ శ్రీనివాస్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, మౌలిక సదుపాయాల పరిస్థితి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన "బడిబాట" కార్యక్రమం కూడా కొనసాగుతోంది. మండలంలోని గ్రామాల్లో ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన వంటి అంశాలను వివరిస్తూ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని కోరుతున్నారు. పాఠశాలలు తిరిగి ప్రారంభం కావడంతో తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సెలవుల సమయంలో ఇంటికే పరిమితమైన పిల్లలు ఇప్పుడు మళ్లీ చదువుల వైపు అడుగులు వేయడం మంచి పరిణామమని అభిప్రాయపడుతున్నారు. విద్యార్థులు కూడా కొత్త తరగతులు, కొత్త పాఠ్యాంశాలు, కొత్త లక్ష్యాలతో విద్యా సంవత్సరాన్ని ప్రారంభించడం పట్ల ఉత్సాహంగా ఉన్నారు. మరోవైపు, పాఠశాలల మొదటి రోజునే విద్యార్థులకు క్రమశిక్షణ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, విద్య యొక్క ప్రాముఖ్యతపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొని ప్రతిభ చాటుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతుండగా, ఖమ్మం రూరల్ మండలంలోని పాఠశాలల్లో కొత్త విద్యా సంవత్సరం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. విద్యార్థుల కేరింతలు, ఉపాధ్యాయుల సందడి, తల్లిదండ్రుల ఆనందంతో పాఠశాలలు మరోసారి విద్యాలయాల వైభవాన్ని సంతరించుకున్నాయి.




## ఘనంగా విక్రమార్క పుట్టినరోజు వేడుకలు



నేలకొండపల్లి జూన్ 15 ప్రభాతవార్త: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదినోత్సవము పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ శ్రేణులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, వికలాంగులకు, వృద్ధులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రేగూరి వాసవి, జిల్లా కాంగ్రెస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు పసుపులేటి ఉపేందర్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, చెరుకు రంగయ్య, గొలుసు పవన్, సోమనబోయిన సాయినవీన్, రాయపూడి రోహిత్, తోట వాసు, మన్నె నరేష్, కొమ్మూరి నరేష్, అనంతు మనోజ్, శివ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల దవాఖానాలో తగిన వసతులు కల్పించాలి

నేలకొండపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:

నేలకొండపల్లి మండల కేంద్రం లోని పశువుల దవాఖానాకు ప్రభుత్వ అవసరమైన తగిన వసతులు కల్పించాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ పి. రాంప్రసాద్ కు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బిజెపి నేతల బృందం వినతిపత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ పశువుల దవాఖాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని బిజెపి నేతల బృందానికి హామీ



ఇచ్చారు. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలం కేంద్రంలో ఉన్న పశువుల దవాఖానాలో ఇనుప బోను లేకపోవడం వలన పశువులకు వైద్యం చెయ్యడానికి వైద్య సిబ్బంది చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తక్షణమే పశువుల దవాఖానాలో ఇనుప బోను ఏర్పాటు చెయ్యాలని ఆయన చెప్పారు. అలాగే, పశువుల దవాఖానలో కనీస వసతులు లేక రైతులు, పశుపోషకులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు పురాణం దివాకర్, మండల అధికారి ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం, బిజెపి మండల నాయకులు పుట్టా సత్యనారాయణ, సయ్యద్ మోహినుద్దీన్, ఎలిగేటి గిరి, ఎలిగేటి వెంకటేష్, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, కాళంగి వెంకటేశ్వర్లు, కొదమగుండ్ల స్వామీదాస్, తేజావత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నవెంకటగిరి పాఠశాలలో బడిబాట సందడి

# పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన కౌన్సిలర్ శేషమ్మ వెంకటనారాయణ



ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :

కొత్త విద్యా సంవత్సరానికి శ్రీకారం చుడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎదులాపురం మున్సిపాలిటీ 9వ వార్డులోని చిన్నవెంకటగిరి ప్రాథమిక పాఠశాలలో సోమవారం పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 9వ వార్డు కౌన్సిలర్ కందుకూరి శేషమ్మ వెంకటనారాయణ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి వారి విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాఠ్యపుస్తకాలు అందించడం వల్ల విద్యార్థులు తొలి రోజు నుంచే పాఠ్యాంశాలపై దృష్టి సారించే అవకాశం కలుగుతుందని తెలిపారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. పాఠ్యపుస్తకాలను అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేయగా, తల్లిదండ్రులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

నేలకొండపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం. యర్రయ్య, ఎంఈఓ బి.చలపతిరావు వెల్లడించారు. అప్పలనరసింహపురం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పునః ప్రారంభం పురస్కరించుకుని సోమవారం పదో తరగతిలో స్కూల్ టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ సభ జరిగింది. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీడీవో యం.యర్రయ్య, ఎంఈఓ బి.చలపతిరావు మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి మంచి నాణ్యమైన విద్యను పొందాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన తామంతా మంచి ఉన్నత స్థానాల్లో ఉన్నామని వారు అన్నారు. ఈ సందర్భంగా అప్పలనర్సింహపురం గ్రామ సర్పంచ్ మన్నె రాజశ్రీ, నగేష్ దంపతుల కుమారుడు ఎన్నారై మన్నె లీలాసాయిమాధవ్ ఆర్థిక సాయంతో పాఠశాలలో టెన్త్ టాపర్స్ గా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు వందుల దీక్షిత (507మార్కులు), కుక్కల నవ్యశ్రీ (493 మార్కులు)లకు రూ.40 వేలు, రూ.20వేలు బహుమతులను అతిథుల చేత మోడల్ చెక్కులను అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసిన దాత ఎన్నారై మన్నె లీలాసాయిమాధవ్ కు మండల విద్యాశాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం అప్పల నరసింహపురం పాఠశాలలో చదివి ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రైజ్ మనీ ఇస్తానని ప్రకటించడం హర్షనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పల నరసింహపురం పాఠశాల ఉపాధ్యాయులు అచ్యుతరావు, నవాబ్ సాహెబ్, జ్యోతిర్మయులు వారి వారి సబ్జెక్టులలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పల నరసింహపురం గ్రామ సర్పంచ్ మన్నె రాజశ్రీ, నగేష్ దంపతులు, గ్రామ పెద్దలు ఎన్నికె జానకిరామయ్య, ఎలగాల భూషయ్య, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఏపిపిసి చైర్మన్ కే. రజిత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సమ్మె సైరన్

**కార్మికుల సహనానికి హద్దు దాటింది...**

**సమ్మెకు సిద్ధంకండి సమస్యలు పరిష్కరించకుంటే సింగరేణిని స్తంభింపజేస్తాం**

**యాజమాన్యం మొండివైఖరి వీడకపోతే సమ్మె తప్పదు**

**ఈనెల 22 తర్వాత ఎప్పుడైనా సమ్మెకు కార్మికులు సిద్ధంగా ఉండాలి**

**ఎఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య హెచ్చరిక**




రుద్రంపూర్, జూన్ 15 ప్రభాతవార్త:

కార్మికుల సహనాన్ని యాజమాన్యం బలహీనతగా భావించవద్దని, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం వల్ల కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, సమస్యలు పరిష్కరించకపోతే 22 తర్వాత ఎప్పుడైనా సమ్మె చేయదని సిద్ధం అని ఎఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య అన్నారు. సోమవారం ఉదయం పీవీకే5 గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ... సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థలో కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ వాటి పరిష్కారంపై యాజమాన్యం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు. కార్మిక సంక్షేమం, సంస్థ భవిష్యత్ అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి కీలక అంశాల కంటే రాజకీయ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సింగరేణి మనుగడకే ప్రమాదం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ బోర్డు కేసులు, అలియాస్ పేర్ల మార్పులు, పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ తొలగింపు, సొంత ఇంటి స్థలాల కేటాయింపు, డిపెండెంట్ ఉద్యోగాల వంటి అంశాలపై అనేకసార్లు చర్చలు జరిగినప్పటికీ ఆచరణలో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించడం లేదన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో యాజమాన్యం నిరక్ష్య వైఖరి అవలంబి స్తోందని మండిపడ్డారు. మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు నియామక ఉత్తర్వులు జారీ కావడం ఎఐటీయూసీ చేపట్టిన నిరంతర పోరాట ఫలితమేనని పేర్కొన్నారు. పోరాటం ద్వారానే ఫలితాలు సాధ్యమవుతాయని, కార్మికులు ఐక్యంగా ఉంటే మరిన్ని సమస్యలకు పరిష్కారం సాధించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కొత్త కోల్ బ్లాకుల కేటాయింపు, సింగరేణిలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గం ఇక మోనంగా ఉండబోదని, అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. కార్మిక హక్కులు, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్ పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ పోరాటానికి అన్ని కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, కార్మికులు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, వైస్ ప్రెసిడెంట్లు కత్తెర్ల రాములు, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బేరర్లు సందబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వరరావు, హుమాయూన్, పిట్ కార్యదర్శులు భూక్యా రమేష్, మధుకృష్ణ, కమల్, సీనియర్ నాయకులు మండల రాజేశ్వరరావు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సందీప్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ సాయి పవన్, సేఫ్టీ కమిటీ మెంబర్ రాంచందర్, నారాయణ, లాల్ సింగ్, కుమార్ రావు, సంజీవ్, మోహన్, సురేందర్ రెడ్డి, కనకయ్య, మహేష్, ముబారక్, గణేష్, సునీల్, నరేష్, విక్రమ్, సహదేవ్, సుదీర్, బాబురావు, మదనయ్య, కోటేశ్వరరావు, సుధాకర్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## సీసీటీఎన్ఎస్ 2.0 అమలు కేసుల వివరాలు సకాలంలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి

**ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన రక్షణ పరమైన చర్యలు చేపట్టాలి**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం క్రైమ్, జూన్ 15 ప్రభాతవార్త

సీసీటీఎన్ఎస్ 2.0 పరిధిలో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు నిర్దేశిత కాల పరిమితిలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వర్షాకాలం ప్రారంభ నేపధ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా స్కూల్ బస్సుల ఫిట్నెస్ లను నిశితంగా పరిశీలించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు,మణుగూరు డిఎస్పీ రవీందర్‌రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వా మి, భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ , జిల్లా లోని సిఐలు,ఎస్సైలు , సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హుల గుర్తింపులో పారదర్శకత పాటించాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం, జూన్ 15 ప్రభాతవార్త

జిల్లాలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. రెండవ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గృహనిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రెండో విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 2,000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందుకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పూరి గుడిసెలు, నివాసయోగ్యం కాని ఇళ్లు, వివరాలను సేకరిస్తూ నిర్వహిస్తున్న సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న పరిశీలనల్లో పారదర్శకత, నిష్పాక్షి కత పాటించి అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా చూడాలని సూచించారు. సమావేశంలో మండలాల వారీగా నియమించిన పరిశీలన అధికారుల సంఖ్య, వారి పనితీరు, క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహిస్తున్న విధానంపై సమగ్రంగా చర్చించారు. ఇంటింటికీ వెళ్లి అర్హుల వివరాలను నమోదు చేయడం, భౌతిక పరిశీలన నిర్వహించడం, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం వంటి అంశాలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా మండలాల వారీగా ఆధార్ నవీకరణ కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలపై కూడా సమీక్ష నిర్వహించారు. ఆధార్ నవీకరణ ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించడమే లక్ష్ యమని, అధికారులు సమన్వయంతో పనిచేసి పథకం అమలును విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి ్మ, గృహ నిర్మాణ శాఖాధికారి సవేరామ్, ఎంపీడీవోలు, గృహ నిర్మాణశాఖ ఏ ఈ లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# టెట్ పరీక్షలకు సర్వం సిద్ధం

**కలెక్టర్ అంకిత్**

**హాజరుకానున్న 1,217 మంది అభ్యర్థులు**

**ఐదు రోజుల పాటు పది సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 15 ప్రభాతవార్త

జిల్లాలో నిర్వహించనున్న టీజీ టెట్ జూన్-2026 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 16 నుండి జూన్ 22 వరకు మొత్తం ఐదు రోజుల పాటు పది సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,217 మంది అభ్యర్థులు టెట్ పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం పాల్వంచలోని అనుబోస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీను పరీక్షా కేంద్రంగా ఎంపిక చేసి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్, ఇంటర్నెట్, తాగునీరు, భద్రతా ఏర్పాట్లు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి ముందుగానే కేంద్రా నికి చేరుకుని హాల్ టికెట్‌తో పాటు సంబంధిత గుర్తింపు కార్డును తప్పని సరిగా తీసుకురావాలని సూచించారు. పరీక్షలను ప్రశాంతంగా, పారద ర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమ న్వయంతో పనిచేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా నిబం ధనలను తప్పనిసరిగా పాటించి విజయవంతంగా పరీక్ష రాయాలని ఆకాంక్షి ంచారు.

## కూలీలందరికీ ఉపాధి కల్పించండి : కలెక్టర్





కొణిజర్ల జూన్ 15 ప్రభాత వార్త

పనికూలీలందరికీ హామీ పథకం ద్వారా పని దినాలు కేటాయించి ఉపాధి చూపాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో కొణిజర్లలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూలీలతో నేరుగా మాట్లాడి,పని ప్రదేశంలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీలకు నిబంధనల ప్రకారం కూలీ వేతనం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్,సర్పంచ్ గూదె పుష్పావతి, తహశీల్దార్ ఎన్ అరుణ, ఎంపీడీఓ ఉపేంద్రయ్య,ఏపీవో అమ్మాజాన్ ఈసీ సునీల్,జిపిఓ గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పాఠశాలలు పునఃప్రారంభం

*ఏన్కూరు,జూన్ 15, ప్రభాత వార్త :*

వేసవి సెలవులు ముగియడంతో పాఠశాలలు పున: ప్రారంభమయ్యాయి.సుమారు 50 రోజులు పాటు ఆటపాటల తో..ఉల్లాసంగా. .ఉత్సాహంగా గడిపిన విద్యార్థులు బడిబాట పట్టారు.మండలంలో ప్రభుత్వ..ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభమైనాయి.20262027 విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభం పండుగల నిర్వహించారు.మండలంలోని పాఠశాలలను ఉపాధ్యాయులు స్వాగత తోరణాలు..రంగురంగుల పూలు..బెలూన్లతో ఆకర్షణంగా తీర్చిదిద్ది విద్యార్థులకు ఘనంగా ఆహ్వానం పలికారు.విద్యార్థులకు పూలు..పండ్లు..ఇచ్చి పాఠశాలలోకి ఆహ్వానించారు.సుస్వాగతం అనే ప్లే కార్డు ద్వారా విద్యార్థులను స్కూల్ లోపలికి ఆహ్వానిస్తూ. .పూల వర్షం కురిపిస్తూ తీసుకు వచ్చా రు.పాఠశాలలో గదులు..పరిసరాలు శుభ్రం చేయించారు.ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించడానికి విద్యా శాఖ అధికారి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.ఉపాధ్యాయులు గ్రామాలలో ఇంటింటి తిరిగి బడి ఈడు పిల్లల ను గుర్తించి పాఠశాలలో చేర్పిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలపై తల్లిదండ్రు లకు అవగాహన కల్పిస్తూ..పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలని కోరుతున్నారు.పాఠశాలల పున: ప్రారంభా నికి అమావాస్య అడ్డంకిగా మారింది.ముఖ్యంగా కొత్తగా పాఠశాలలో ప్రవేశం పొందే చిన్నారులను మొదటి రోజు బడికి పంపేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపలేదు.కొంత మంది తల్లిదండ్రులు పాఠశాలలకు ఫోన్ చేసి అమావాస్య కావడంతో తమ పిల్లలను మొదటి రోజు పంపించడం లేదని ముందుగానే తెలియజేయడం గమనార్హం.దీంతో ప్ర భుత్వ..ప్రవేట్ పాఠశాలలో మొదటి రోజు విద్యార్థుల హాజరు ఆశించిన స్థాయిలో కనిపించలేదు.అమావాస్య కారణంగా చాలామంది తల్లిదండ్రులు పిల్లలను ఇంటి వద్దనే ఉంచినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.దీంతో పాఠశా లలు ప్రారంభమైనప్పటికీ మొదటి రోజు సందడి ఆశించిన స్థాయిలో కనిపించలేదు. మరి కొంతమంది తల్లిదండ్రు లు సోమవారం అమావాస్య కలిసి రావడంతో దేవాలయాలకు పిల్లలతో కలిసి వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా అందజేసే పాఠ్యపుస్తకాలు..నోట్ పుస్తకాలు..మండలానికి ముందే చేరుకున్నాయి.ఎంఆర్ సీ కేంద్రం నుంచి పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు..నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

**పిల్లలను చేర్పిస్తున్నారా..? ఆలోచించండి.**

పిల్లలను ఏఏ బడుల్లో చేర్పించాలని తల్లిదండ్రులు ఆలోచన చేస్తున్నారా..ప్రైవేటు పాఠశాలల అంగు ఆర్భాటాలు చూసి హడావుడిగా పిల్లల్ని చేర్పించవద్దని విద్యా శాఖ అధికారులు తల్లిదండ్రులకు సూచిస్తున్నారు.నిబంధనల ప్ర కారం పాఠశాలను నిర్వహిస్తున్నారా..? పాఠశాలకు గుర్తింపు ఉందా..? ఆట స్థలాలు..అర్హులైన ఉపాధ్యాయులు ఉన్నారా..తెలుసుకోవాలని..లేదంటే అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తేనే మీ పిల్లలకు మంచి భ విష్యత్తు ఉంటుందని సూచనలు చేస్తున్నారు.

# ప్రభుత్వం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లను గుర్తించి ఆదుకోవాలి

## జిల్లా అధ్యక్షులు వెంకట్

*కామేపల్లి, జూన్ 15 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల ను గుర్తించి ఆదుకోవాలని ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ కోరారు.సోమవారం కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ తల్లి దేవస్థానం సమీపంలో జరిగిన సమావేశంలో ఆ సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులు వరికొల్లు ఉపేందర్,ప్రధాన కార్యదర్శి షేక్ జహీర్,కోశాధికారిగా వరి కొల్లు నాగేష్ తోపాటు మండ ల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో కష్టనష్టాలకు పడుతూ ఫోటోగ్రఫీని వృత్తిగా భావిస్తూ జీవిస్తున్న తమ కుటుంబాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు



చేయాలని అదే విధంగా ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రుణాలు అందజేసి తమ పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు రాయితీలు కల్పించాలని కోరారు. ఫోటోగ్రాఫర్లకు ఏ సమస్య ఉన్న జిల్లా అసోసియేషన్ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు,జిల్లా కోశాధికారి తిరుపతిరావు,మండల గౌరవ అధ్యక్షులు రాయల రాఘవయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు వరికొల్లు లక్ష్మీనారాయణ, పలువురు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి ఎం ఈ ఓ జయరాజు

*కారేపల్లి జూన్ 15 ప్రభాతవార్త*

ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజ్ అన్నారు. మండల పరిధిలోని విశ్వనాథపల్లి బొక్కల తండా ప్రాథమిక పాఠశాలలను సోమవారం సందర్శించి విద్యార్థులకు పాఠ్య నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. నేడు ప్రజా ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై ప్రత్యేక దృష్టిని సారించి ఎన్నో మార్పులను తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిని ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఉచితంగా



పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఏక రూప దుస్తులు అందజేస్తుందన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఏఐ కంప్యూటర్ ఆధారిత బోధన డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఉదయం విద్యార్థులకు రాగిజావ సమకూరుస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధించడం జరుగుతుందన్నారు.



# మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*అశ్వారావుపేట అర్బన్, జూన్ 15 ప్రభాతవార్త:*

మధ్యాహ్న భోజనం కార్మికులు సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో పిట్టల అర్జున్ మాట్లాడుతూ వేసవి సెలవులు తర్వాత పాఠశాలలో పున ప్రారంభం అయ్యాయని పాత మెనూ ప్రకారం పెరిగిన ధరలతో విద్యార్థులకు వండి పెట్టడం అంటే కష్టంతో కూడుకున్న విషయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన మార్కెట్ ధరలను ఆలోచించకుండా అల్పాహారం రుచికరమైన ఆహారం అందిస్తామని ప్రకటనలు గుప్పిస్తుందని పెరిగిన ధరలతో ఏ రకంగా వంట చేయాలో వంట కార్మికులు తలలు పట్టుకుంటున్నారని అన్నారు. పది రోజులకు ఒక గ్యాస్ బండ ఇవ్వాలని, పాఠశాలలో పాత వంట కార్మికులను ఎట్టి పరిస్థితుల్లో తొలగించకూడదని, ప్రభుత్వమే కోడిగుడ్లు సరఫరా చేయాలని, పెరిగిన మార్కెట్ ధరలకు తగ్గట్లు విద్యార్థుల మెనూ రూ.25 పెంచా లని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కోఆర్డినేటర్ రామారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం యూనియన్ మండల అధ్యక్షురాలు నన్ని, కార్యదర్శి యామిని, సీత, వెంకటలక్ష్మి, రమాదేవి, పద్మ, దశమి పాల్గొన్నారు.



# పంచాయతీలో ముంపుకు గురయ్యే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

*దమ్మపేట, జూన్ 15 ప్రభాతవార్త:*

దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో ముంపుకు గరయ్యే ప్రాంతాలపై పాలకవర్గం ప్రత్యేక ద ష్టి సారించింది. స్థానిక గాయత్రీనగర్ ప్రతీ సంవత్సరం ప్రధాన రహదారి వైపు గల ప్రాంతం ముఖ్యంగా దమ్మపేట అర్బన్



కాలనీ జంక్షన్ నుండి పశువుల ఆసుపత్రి వరకు ముంపుకి గురు అవుతూ రోడ్డుతో సహా మునిగి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో కొత్తగా కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గం వర్షాకాలం దృష్ట్యా ముందస్తుగా దృష్టి సారించి ముంపుకు గురు అయ్యే డ్రెయిన్లు, కాలువలను, కల్వర్టులను శుభ్ర పరచాలని సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆదేశించడంతో పాలకవర్గ సభ్యులు శనివారం నుండి 6, 7, 8, 9 వార్డుల్లో పూడికతీత పనులు చేపట్టారు. గాయత్రీ నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద కల్వర్ట్, అర్బన్ కాలనీ జంక్షన్ వద్ద కల్వర్ట్, రాంజీ కుంటకు వరద నీరు వెళ్ళే విధంగా కాలువలను వెడల్పు చేసి పూడికతీత పనులు చేపట్టారు. కల్వర్ట్ క్రింద ఉన్న తూరలకు డ్రైన్ గోడ అడ్డంగా ఉన్న వాటిని తొలగించారు. దోమల వృద్ధి కూడా అధికంగా ఉండే పరిస్థితితో మురుగు కాల్వల శుభ్రత తో సమస్యలు తీరనున్నాయి అని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## ఆరోగ్యశాఖ సమగ్ర సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, జూన్ 15 ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులతో ఎమ్మెల్యే జారె సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రులే వారికి ప్రధాన ఆధారమని, అందువల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవల నాణ్యతను మరింత పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి గౌరవప్రదంగా వ్యవహరించి, అవసరమైన వైద్య సేవలు ఎలాంటి ఆలస్యం లేకుండా అందించాలని వైద్యులకు సూచించారు. రోగుల పట్ల సానుభూతితో వ్యవహరించడం వైద్య సిబ్బంది బాధ్యత అని పేర్కొన్న ఎమ్మెల్యే, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ విధుల్లో అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ నిల్వ ఉంచాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రయోగశాల పరీక్షలు, స్కానింగ్, ప్రసూతి సేవలు, పిల్లల వైద్యం, వృద్ధులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అన్నారు. సమావేశంలో ఆసుపత్రిలో ఎదురవుతున్న పలు సమస్యలను వైద్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆసుపత్రిలో మాతాశిశు ఆరోగ్య సేవలు, అత్యవసర వైద్య సేవలు, డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై కూడా సమావేశంలో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువయ్యేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా డిసిహెచ్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్క బీఎల్ఏ సైనికుడిలా పని చేయాలి

**– పార్టీ సభ్యత్వ నమోదును ఉత్సాహంగా నిర్వహించాలి**

**– ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ ఇంచార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు**

**– ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**– సమన్వయంతో సభ్యత్వ నమోదు చేయాలిపినపాక నియోజకవర్గం ఇంచార్జ్ దిండిగల రాజేందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15:**



ప్రతి ఒక్క బీఎల్ఏ (బీఎల్ఏ ) సైనికుడిలా పనిచేయాలని, ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వ నమోదులో ఉత్సాహంగా పాల్గొని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు పిలుపునిచ్చారు. సోమవారం మణుగూరు మండల కేంద్రంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ (సర్ ) పై ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఖిసర్ఖి ప్రక్రియ పూర్తి అయ్యేవరకు బీఎల్ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ మళ్లీ గెలవాలని ఇప్పటినుంచే తండ్లాడుతున్నారని పేర్కొన్నారు. అందరూ సమన్వయంతో పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయాలని, జిల్లాలో ముగ్గురు మంత్రులను ప్రజలు మట్టి కరిపిస్తారని, వచ్చేది వంద శాతం కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, అన్ని రకాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం పినపాక మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి గతంలో చేసిన అభివృద్ధిపై ప్రజలను చైతన్య పరుస్తూ పార్టీ బలోపేతం కోసం పనిచేయాలన్నారు. కష్టపడి పనిచేసే వారికే పార్టీ పట్టం కడుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మాటలతో మోసపోయిన ప్రజలు ఇప్పుడు గోస పడుతున్నారన్నారు. ప్రజల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు కష్టాలే మిగిలాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని.. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి ృ, ఆసరా పెన్షన్లతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు జరగడంతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. అమలు కాని మోసకారి హామీలతో ప్రజలను నమ్మించి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని.. మొదటి సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని, తులం బంగారం, మహిళలకు రూ. 2500 మాయ మాటలతో ప్రజల్ని మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతుందని, అవినీతి కాంగ్రెస్ ను గద్దె దించే వరకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు.పినపాక నియోజకవర్గ మెంబర్షిప్ నమోదు ఇంచార్జ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుందని, పినపాక నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో ఆదరణ పెరిగిందని, ప్రజల్లో ఉన్న సానుకూలతను అనుకూలంగా మార్చుకొని ఆ దిశగా కలిసికట్టుగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేవరకు కార్యకర్తలు శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ఏజెన్సీలో ప్రతి ఎకరాకూ సాగునీరే లక్ష్యం

**– పులుసుబొంత, రేగులగండి, మారెళ్లపాడు ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి**

**– పినపాక నియోజకవర్గం ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15:**




పినపాక నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎకరాకూ సాగునీరు అందించి, రైతులకు అండగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు . ఆయన సోమవారం మణుగూరులోని తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, చెరువుల అభివృద్ధి, కెనాల్స్ నిర్మాణం మరియు పెండింగ్ ప్రతిపాదనలపై ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ పరిధిలోని ఏడు మండలాల్లోని పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు ప్రయోజనం చేకూర్చేలా అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. పులుసుబొంత ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్ )ను త్వరగా పూర్తి చేయాలని, ఫారెస్ట్ క్లియరెన్స్, భూసేకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. నివేదికలు అందిస్తే ప్రభుత్వ రికార్డుల ద్వారా నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రేగులగండి చెరువుకు సంబంధించిన మిగిలిన పనులను పూర్తి చేయడానికి అవసరమైన అంచనాలతో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు. ఇది పూర్తయితే ఆయకట్టు రైతులకు గణనీయమైన లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ఈ పథకం పనులను మరింత వేగవంతం చేయాలని, రైట్ కెనాల్‌తో పాటు లెఫ్ట్, గ్రావిటీ కెనాల్స్ సర్వేలు, భూసేకరణ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి నివేదికలు ఇవ్వాలని అన్నారు. దోమలవాగు చెరువును మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసే ప్రతిపాదనపై దీనికి సంబంధించిన భూసేకరణ, సాంకేతిక అంశాలు, పరిపాలనా అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వానికి పూర్తి వివరాలు పంపాలన్నారు. నియోజకవర్గంలో సాగునీటి విస్తరణ కోసం క్రింది మూడు కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అన్నారు.పినపాక మండలం లో భూపతిరావుపేట, చింతలబయ్యారం లిఫ్ట్ లు, మణుగూరు మండలం అన్నారం లిఫ్ట్ కు మరమ్మతులకు సమగ్ర నివేదిక ఇవ్వండని అన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఉన్న చెరువులు, కుంటలు, ఎత్తిపోతల పథకాల కట్టలు, తూములు, షట్టర్ల మరమ్మతులపై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని, అవసరమైన నిధుల మంజూరుకు ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రతి పనిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ ఈఈ తెల్లం వెంకటేశ్వర్లు, డీఈలు బి. రమేష్, నాగమల్లేశ్వరరావు, పి. శ్రీనివాస్, ఏడు మండలాలకు చెందిన ఏఈలు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**– ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద**

**పూజా కార్యక్రమం అనంతరం అన్నదానం**



**బోనకల్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ స్థానిక దాసాంజనేయ స్వామి దేవాలయం వద్ద భట్టి విక్రమార్క పేరు మీద పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సాయంత్రం గ్రామ ప్రజల మధ్య కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ డేగల వేలాద్రి,మాజీ ఎస్సీ సెల జిల్లా జనరల్ సెక్రెటరీ,గ్రామ కాంగ్రెస్ నాయకులు,బీసీ సెల్ కమిటీ సభ్యులు పంది రామరావు,గొడుగు క్రిష్ణ,ఉసికల రమేష్,పిట్టల నాగేశ్వరరావు, గొర్రెముచ్చు ఆనందరావు,గంగధరి శ్రీను,చిన్నబోయిన అప్పారావు,ఉసికల జే.వి.రత్నం,ఉసికల శ్రీనివసరావు,డేగల శ్రీనివాసరావు,యాండ్రాతి నరసింహారావు,పంది వెంకట్రావు,వేల్పుల వెంకట్రావు,గంగుల రాంబాబు,బొల్లెపొగు ఏసు,నాగేశ్వరరావు,ముత్తవరపు బుల్లెయ్య,మేకల రాజేష్ పంది రామకృష్ణ, అన్వేష్ తదితరులు ఉన్నారు.

# ఎర్రగుంట చెరువుకు సర్వే నిర్వహించి ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ణయించాలి

**పాల్వంచ టౌన్,జూన్15, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎర్రగుంట గ్రామంలో చెరువును ఆక్రమణల నుంచి కాపాడి గ్రామాన్ని రక్షి ంచాలని కోరుతూ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆరో రోజుకు చేరుకున్నాయి. సోమవారం దీక్షలను ప్రారంభించిన సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఎర్రగుంట చెరువును వెంటనే సర్వే చేసి పూర్తి స్థాయి నీటి మట్టం (ఎఫ్‌టీఎల్) హద్దులను నిర్ణయించాలని డిమాండ్ చేశారు.చెరువు, చెరువు తూములు, అలుగు భౌతికంగా స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం కళ్లు ఉండి చూడలేని గుడ్డివారిలా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.సాగునీటి శాఖ,రెవెన్యూ శాఖ అధికారులు చెరువు ఉందని నివేదికలు ఇస్తూనే, రికార్డుల్లో లేదని చెప్పడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు.భౌతికంగా ఉన్న చెరువు రికార్డుల్లో లేకపోవడం అధికారుల నిరక్ష ్యమ్లా, లేక ఆక్రమణదారులకు మద్దతు ఇవ్వడమేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.చెరువు భూమి తన వ్యవసాయ భూమి అని చెప్పుకుంటున్న వ్యక్తి సర్వేకు ఎందుకు అంగీకరించడం లేదని ప్రశ్నించారు.నిజంగా అది తన భూమే అయితే అధికారిక సర్వేకు సహకరించి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని సవాల్ విసిరారు.తప్పుడు పత్రాలు,అసత్య సమాచారంతో రైతుబంధు పథకం ద్వారా లక్షల రూపాయలు పొందినట్లయితే సంబంధిత వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అక్రమంగా పొందిన నిధులను తిరిగి వసూలు చేయాలని డిమాండ్ చేశారు.చెరువును గ్రామస్థులకు తిరిగి అప్పగించే వరకు సీపీఎం రైతుల పోరాటానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అవసరమైతే రెవెన్యూ, సాగునీటి శాఖ ఉన్నతాధికారులతో పాటు ముఖ్యమంత్రిని కూడా కలిసి చెరువు పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఎర్రగుంట రైతులు చేపడుతున్న ఉద్యమంలో సీపీఎం ప్రత్యక్ష భాగస్వామిగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా రవికుమార్, పట్టణ కార్యదర్శి పి. తులసిరాం, కార్యదర్శివర్గ సభ్యురాలు వి. సత్యవాణి, కమిటీ సభ్యులు వి. రాములు, గ్రామస్తులు ఎం. వరప్రసాద్, ఈ. నాగభూషణం, వి. నాగ సత్యనారాయణ, ఎం. సత్యనారాయణ, ఎం. వెంకన్న, సత్యం, ఎల్లయ్యతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ కార్మికులు సమ్మె సైరన్

**కల్లూరు, జూన్ 15, ప్రభాతవార్త:**

కల్లూరు లోని మున్సిపాలిటీ కార్మికులు జులై ఒకటో తేదీ నుండి నిరవధిక సమ్మె చేయనున్నట్లు మున్సిపాలిటీ కార్మికులు సోమవారం కమిషనర్ కు జి సాయి కృష్ణారెడ్డికి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడి సంవత్సరం అయినా కూడా నాలుగు నెలలు మాత్రమే వేతనాలు ఇచ్చారని ఇంకను ఎనిమిది నెలలు వేతనాలు ఇవ్వాల్సి ఉందని, వాటిని ఇవ్వడంలో ఇచ్చే హామీని విస్మరించారని, దీనిపట్ల కార్మికులు అప్పుల పాలై జీవనభారం ఇబ్బందికరంగా ఉందని, కనుక తప్పనిసరి పరిస్థితుల్లో కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆదుకోవాలని మొరపెట్టుకున్న కూడా స్పందన లేదని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో విధులు బంద్ చేసి టెంట్ కింద కూర్చుంటామని పేర్కొన్నారు. కావున ఒకటో తేదీ నుండి జరిగిన పట్ల ప్రభుత్వ స్పందించి పూర్తిస్థాయిలో వేతనాలను అందించాలని ప్రభుత్వానికి మొరపెట్టుకుంటూ సమ్మె నోటీసును అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మున్సిపాలిటీ కార్మికుల జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణమూర్తి, కార్యదర్శి వజీర్మియా,కోశాధికారి ప్రకాష్, ప్రచార కార్యదర్శి నల్లగట్ల చిన్న, కార్యవర్గ సభ్యులు జగదీష్, చిట్టెమ్మ, సుశీల, యశోద, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

